
# కెప్టెన్ శరత్



పి. నీరజ



# మార్చినెల....

వణికించే చలిని మర్చిపోయి, అగ్గిసెగల మండుటె ండలకు ఆహ్వానం పలుకుతూ, మళ్ళీ వణుకుతూ దక్షిణాదిన జనం.

ఒక 'మార్పు'నకు గురవుతూ వున్న ఆ 'కాలభాగం'లో ఢిల్లీలో వర్షం పడుతోంది.

మండుటెండలతోపాటే వచ్చే రంగుల రుచుల మామిడి పళ్ళు, పచ్చటి ముంజలు సువాసనల బొండుమల్లెలు, పున్నమి రాత్రులలో జాబిల్లి కురిపించే తడిలేని అమృతపు ధారలు శరీరం మొత్తంతో తాగుతూ ఆరుబయట శయనాలు— అందుకే ఆహ్వానం.

వడగాడ్పులు, జవ్వరాలు, ఆటలమ్మలు, పొంగుచూపులు, నీటి కరువులు, ఎండుభూములు, అలసటలు, ఆయాసాలు, ఆపసోపాలు అందుకే ఆ వణకడం.

ఢిల్లీ మనకన్నా అన్నిటిలో 'స్లో'! మనకు చలి తగ్గిపోయినా, అక్కడ చలి తగ్గదు. మనకు వడగాడ్పులు పూర్తిగా తగ్గిన తర్వాత సూర్య భగవానుడు అప్పుడు చూపిస్తాడు తన ప్రతాపం. మనకు వానలు అడుగంటిన తర్వాత మొదలవుతాయి వానలు— అక్కడ.

మార్చిలో ఈ భారీ వర్షం!!

తన గది కిటికీ నుంచి వాన కనపడుతోంది శరత్‌కు. ఆ తరువాత పల్చటి ముఖమల్ తెర వెనక నుంచి కొంతమేర ఢిల్లీ నగరం, వాన పొరనుంచి.

ఆ... గుర్తుకొచ్చింది... ఢిల్లీ అన్నిటిలోనూ 'స్లో' కాదు. కొన్నిటిలో అది ముందే వుంది.

అది

పొలిటికల్ చిక్రనీ—

ఫ్రెండ్లీగా వుంటూ వెన్నుపోటు పొడవడం!!

టెర్రరిజం!!!

మెటీరిలియజం—!!!!

ఇవన్నీ మనకు ఢిల్లీ నేర్పిన పాఠాలు.

భూమికి సెంటర్ ఆఫ్ గ్రావిటీలా ఢిల్లీ భారతదేశానికి కేంద్ర బిందువు.

దేశ దేశాల ఎంబసీస్, కాన్సులేట్స్, ట్రేడ్ మిషన్స్, కల్చరల్ మిషన్స్ ఇక్కడ ఆఫీసుల్ని తెరిచాయి. మిలియన్స్ ఆఫ్ డాలర్స్ డీల్స్ జరుగుతూ వుంటాయి.

చెట్టు పచ్చగా వుండాలంటే దానికి గాలీ, వెలుతురు, నీరూ పోషణా వుండాలి. చెట్టునాశ్రయించే పక్షులు, ఇతర జీవాలు, ఆ చెట్టుకు సాయం చేస్తూ వుంటాయి. చెట్టు ఆకుల్ని తినేసే రాక్షసి పురుగుల్ని భక్షించి చెట్టుకు రక్షణ కల్పిస్తాయి.

కాని.....

చెట్టు వేళ్లలో చేరి కనపడకుండా హాని చేసే చెదపురుగుల మాటేమిటి?

ఈ విదేశాల సంస్థలన్నీ మన దేశానికి సాయం చేసేవి కావు. కొన్ని హాని చేసే, (కేవలం దానికోసమే) ఉద్దేశంతో వున్నవే.

వాటిలో కొన్ని వృక్షగ్లాని కారక కీటకాలు వున్నాయి.

భారతదేశం ఒక పెద్ద మర్రి చెట్టు. శతాబ్దాలుగా ఎంతోమంది దేశీయులకు విదేశీయులకు ఆశ్రయమిచ్చింది. హూణులు, శాక్యులు, గ్రీకులు, మొగలులు, ఆంగ్లేయులు

ఇక్కడకు వచ్చినవారు మరల తిరిగి పోలేదు— ఒక్క ఆంగ్లేయులు తప్ప. ''జీనా యహా మరనా యహా ఇసీకే సివా జానా కహా' అన్న భావంతో ఈ దేశానికి సేవ చేస్తూ తాము లాభపడుతూ— వుండిపోయారు.

కాని...

ఇప్పుడేమయిందో వీళ్లకు. తల్లిలాంటి ఈ దేశాన్ని అమ్మి తాము మాత్రం బాగుపడాలని చూస్తున్నారు. మధురమైన మాతజమైన క్షీరాన్ని గ్రోలి ఇంతవారమైన తాము ఆ తల్లి క్షీరదాలను వేలం వెయ్యాలని చూస్తున్నారు.


దూరంగా పారిపోవాలని తమచుట్టూ తామే పరుగెత్తుతూ, ఎంత దూరం వెళ్ల గలిగామని వెనక్కు తిరిగి చూసుకుంటున్నారు.

వీరికి మతం కావాలి— అదీ కొంత వరకే— తమ స్వార్థ ప్రయోజనాల వరకే— మతంలో కొన్ని అంశాలు— లాభసాటిగా వుండేవి మాత్రం తీసుకుని, వాటిని 'బోల్డు' టైపు లెటర్స్ వ్రాయించి ప్రజలకు చూపించి— ఇదీ మతం— అని బుకాయిస్తున్నారు.

ఇరవై శతాబ్దంలో ఇలా వుంటుందని తెలియని మతం, అప్పట్లో ఏదో చెప్తే, దానికి విపరీతార్థాలు తీసి దాన్ని పిడిబాకులాటి తమ పిడివాదంతో గుచ్చి— ప్రజలను వాళ్ల హృదయాలను, హిప్నటైజ్ చేసి ''అన్నిటికన్నా అతీతమైనది మా మతం— వినకపోతే మీపని ఖతం—'' అంటున్నారు.

కిటికీలోనుంచి చూస్తున్న శరత్ వులిక్కిపడ్డాడు— తన ఆలోచనలనుండి బయటపడ్డాడు

కాఫీ పాట్, మిల్క్ పాట్, షుగర్ క్యూబ్స్ ట్రేలో తెచ్చి టీపాయ్ మీద పెట్టి నిలబడ్డాడు



హరిసింగ్— ఆర్డర్లీ.

కాఫీ కప్పులో నల్లటి చిక్కటి కాఫీ డికాక్షన్ పోసి పైన లేత పసుపురంగులో వుండే హర్యానా ముర్రే జాతి గేదె పాలు పోసి కలుపుతూ అడిగాడు శరత్.

"ఏం! హరిసింగ్! డబ్బులు కావాలా? ప్రావిజన్స్ నిండుకున్నాయా—"

హరిసింగ్, కెప్టెన్ శరత్‌కుమార్ పర్సనల్ ఆర్డర్లీ. హరిసింగ్ పంజాబీ. లూథియానా జిల్లా ఫిరోజ్‌పూర్ జిల్లాలో సంత్‌పూర్ గ్రామవాసి.

కెప్టెన్ శరత్‌కుమార్ పరస్నల్ ఆర్డర్లీ అన్న పదం తప్పితే హరిసింగ్ శరత్‌ను తన చిన్న తమ్ముడిలా చూసుకుంటాడు. వచ్చిన మొదట్లో అనేవాడు.

"మీ ఆంధ్రాలో మీలాగే— ఉంటే మీ హైటులో, మీ బదన్‌డౌర్ బడీతో వుంటారా సాబ్—"

శరత్ నవ్వి అడిగాడు అప్పుడు.

"ఎందుకలా అడుగుతున్నావు?"

"నాకు ఇద్దరు తమ్ముళ్లు. పెద్దవాడు మ్నోజ్‌సింగ్ (మనోజ్‌సింగ్) రెండోవాడు స్మీర్‌సింగ్ (సమీర్‌సింగ్). (సూచన: పంజాబీ భాషలో విడి అక్షరాలను సంయుక్తాక్షరాలుగా పలికే అలవాటు వున్నది. అందుకే మనోజ్ 'మ్నోజ్'గాను సమీర్ 'స్మీర్'గాను మార్చబడ్డారు— రచయిత)

మ్నోజ్ మనలాగే ఆర్టిలరీలో రెజిమెంట్‌లో చేరాడు. రెండేళ్ల తర్వాత స్మేర్‌కూడా ఆర్మీలో చేరాడు. వాడు చేరింది ఇన్‌ఫేన్‌ట్రైలో.

అప్పుడు ముంచుకొచ్చింది బంగ్లాదేశ్ వార్. స్మేర్ కొమిల్లా రంగంలో నేలకొరిగాడు— అప్పటికి యుద్ధం మొదలై నాలుగోరోజే—

అప్పుడు నేను వాయువ్య రంగంలో వున్నాను. ఆ వార్త విని తల్లడిల్లిపోయాను. స్మేర్ బాడీని మా స్వగ్రామమైన సంత్‌పూర్‌కి పంపారు. ఆడుతూ, పాడుతూ, నవ్వుతూ, తుళ్లుతూ వెళ్లిన ఆఖరి కొడుకు శవమై తిరిగొచ్చిన విషయం విన్న మా ముసలి తల్లిదండ్రులు ఆక్రందనకు అందనంత దూరంలో వున్నాను. వాయువ్య రంగంలో చక్కర ఫెూర్ సమీపంలో. ఈ వార్త విన్న నేను తల్లడిల్లిపోయాను— కుళ్లి కుళ్లి ఏడ్చాను.

శలవు కావాలని అడిగాను మా సుబేదర్‌ను. అతను నన్ను కెప్టెన్ దగ్గరకు పంపాడు. ఆయన ఇప్పుడు లెఫ్టినెంట్ కల్నల్— బెహల్—

ఆ మర్నాడే— అంటే తెల్లవారుజామునే 'ఎస్సాల్ట్' స్ట్రాటజీ తయారు చేస్తున్నాడు ఆయన ఆ సమయంలో.

"హరిసింగ్— మై భాయ్! హమ్ ఫౌజియోంకో కోయి బాప్, కోయి మా, కోయి భాయి బహన్ నహీ హోతా— సిరఫ్ భారత్ మాత—"

ఆయన కళ్ళల్లో నీళ్లు చూసి అడిగాను.

"మీరెందుకు సాబ్ దుఃఖపడుతున్నారు-

పోయినది నా తమ్ముడు. అల్పాయుష్కుడు... మట్టి కొట్టుకుపోయాడు... మీరెందుకు సాబ్ ఏడుస్తారు? మీరతన్ని చూడనైనాలేదు-" అన్నాను కొంచెం అసహాయంగా, కొంచెం ఉక్రోషంగా అన్నాను.

"హరీ- నువ్వన్నది నిజమే- నా దుఃఖానికి కారణం, నీ తమ్ముడి మరణవార్త వినకముందు నుంచే వుంది. ఇదిగో ఇది చూడు- అని టెలిగ్రాము చూపించాడాయన. అందులో ఇలా వుంది. "యామిని గుజర్ గయా-?"

బెహల్ సాబ్ చెప్పారు. యామిని ఆయన భార్యట. ఒక సంవత్సరం ఏడు నెలలు అయింది పెళ్ళయి. ఆమె నిండు గర్భవతట ఈ యుద్ధం మొదలయేసరికి. భార్య గర్భవతిగా వున్నపుడు భర్తకు జబ్బు చెయ్యకూడదు- అలా జరిగితే అతనికి ఆ జబ్బు నయమవదు.

అలాగే భార్య గర్భవతిగా వున్నపుడు భర్త యుద్ధానికి వెళ్ల కూడదు. వెడితే అతను సజీవంగా తిరిగిరాడు.

ఇది నమ్మకం.

మూఢ నమ్మకమే కావచ్చు. అంతకుముందు హేళనగా నవ్వుకున్న మూఢ నమ్మకమే తనకుగాని, తనవారికిగాని ప్రాణాపాయ సమయంలో అదే ఆ మూఢ నమ్మకమే గాఢ నమ్మకమైపోయింది.

యామిని ఏడ్చింది... ఇక మిమ్మల్ని చూడడం ఇదే ఆఖరుసారి కాబోలని...

"హరీ! అదే నిజమైంది. డెలివరీ కష్టమయి ఆమె పోయింది. ఒక సజీవ రక్తపాశాన్ని నా కోసం వదలి. ఆ రక్తపు గుడ్డును చూడడానికి నేను వెళ్లలేను. అసలు చూడగలనో లేదో- అంతా ఆ భగవాన్ దయ-"



## వరస!

భార్యను అనుమానంగా అడిగాడు భర్త.

"నువ్వేంటి మన పనిమనిషిని 'వదిన' అని పిలుస్తున్నావ్?"

"మరి మీరు మన పాలబ్బాయిని 'బావ' అని పిలుస్తున్నారు కదా! అందుకు!"

"....!!!!"

-సిహెచ్.వి.వి.ఎస్.మూర్తి (కొమరగిరిపట్నం)

ఇంక నేనేమీ అనలేదు.

కేప్టన్ పెద్ద ఆఫీసర్— ఒక సిపాయికి సంజాయిషీ ఇవ్వనవసరంలేదు— కాని బెహల్ మంచి మనిషి. మంచి సిపాయి— మంచి కమాండర్—

ఆ తర్వాత నాలుగు రోజులకే మరో వార్త— పిడుగులాటిది.

సియాల్‌కోట్ నుంచి వర్తమానం. మ్నోజ్ టాంక్ ఫైర్‌లో గాయపడ్డాడుట. శ్రీనగర్ ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య వూగిసలాడుతూ వున్నాడుట.

ఈసారి బెహల్ సాబ్ నా దగ్గరకు వచ్చి అన్నారు— "హరి! నువ్వు శ్రీనగర్ వెళ్లడానికి సెలవు ఇస్తున్నాను— నీ తమ్ముడు మనోజ్‌ను చూసిరా—" అన్నాడు.

నేను అటెన్షన్‌లో నిలబడి ఖడక్ సెల్యూట్ చేసి అన్నాను.

"సార్! ఈసారి దయకలిగింది... చాలా షుక్రియా సాబ్— భగవాన్ ఆప్‌కా పరివార్‌కో భలా కరేగా—"

"బెహల్ సాబ్ విస్పారంగా నవ్వి అన్నాడు— "భగవాన్ నాకు సాయమే చేసాడు— నా చిన్నారి వారసురాలికి హెర్నియానట. దానికి ఆపరేషను పూర్తి చేసారు. ఇప్పుడు కోలుకొంటోంది. విచిత్రం— హరీ! వటవృక్షాలు చిన్నగాలికే పెళ్లగించుకుపోతున్నాయి. గరిక మొక్కలు పెనుగాలికి చెక్కు చెదరడంలేదు— గుడ్‌లక్—"

ఆర్మీ కాన్వాయ్‌తో నేను శ్రీనగర్ చేరుకున్నాను. శ్రీనగర్‌లో పగలే కర్ఫ్యూ. ఆకాశాన్నంటుతూ వుండే హిమాలయాలే ఎయిర్‌రైడ్స్ నుంచి కాపాడుతున్నాయి ఆ పట్నాన్ని

ఆర్మీ ఆసుపత్రిలో వున్నాడు నా మ్నోజ్. పరుగున వెళ్ళాను. శరీరమంతా కట్లే. ఆర్మీ డాక్టర్లు ట్రీట్ చేస్తున్నారు. కొన్ని కోట్ల కాంతి సంవత్సరాల వెనుక మినుకు మినుకుమనే 'మృత నక్షత్రపు' కాంతిలా మ్నోజ్ కళ్లు, నన్ను చూడగానే తళుక్కుమన్నాయి.

నాలుగురోజులు అక్కడే వున్నాను.

నాలుగోరోజు మ్నోజ్ కళ్లలో నీహారిక తెర వెనుక సూర్యునిలా వెలుగు—

నెమ్మదిగా నోరు తెరిచి అన్నాడు.

"అన్నా! మన చిన్న తమ్ముడు స్మేర్ ఎలా వున్నాడు?—" ఒక సెకనులో వెయ్యో వంతులో నన్ను నేను సంబాళించుకున్నాను.

"స్మేర్! బాగానే వున్నాడు— మన ఇన్‌ఫేంట్రీ ముందు శత్రు ఇన్ ఫేంట్రీ ఆగగలదా?—" మ్నోజ్ ముఖంలో సంతృప్తి!

చెదలు తిన్న ఇల్లు పైకి దృఢంగా కనిపించినా, లోపలున్న బలహీనతవల్ల కుప్పకూలుతుంది. "లాక్ జా" లేదా ధనుర్వాతం అలాటి వ్యాధి.

మ్నోజ్ శరీరంలో ఆ పారసైట్ తిష్టవేసి తినివేసి శిథిలంచేసి వాణ్ణి నాకు దూరం చేసింది.

ఆ రాత్రి మ్యోజ్ కన్ను మూసాడు.

అప్పుడు గుర్తుకు వచ్చింది— బెహెల్ సాచ్ అన్న మాటలు. మహా వృక్షాలు చిన్నగాలికే పెళ్లగించుకుపోతున్నాయి—

ఆ యుద్ధంలో వారం తేడాలో నా తమ్ముళ్లిద్దరూ పోయారు. బలంగా, అందంగా, దృఢంగా, వీటన్నిటినీ మించి మంచి గుణగణాలతో—

ఆర్మీనుంచి పదిహేనేళ్ల తర్వాత రిటైర్‌మెంట్ తీసుకున్నాను. కొన్నాళ్లు ఇంటి దగ్గరే వున్నాను.

ఈ లోపలే ఇంకో ఉపద్రవం—

కాలీస్థాన్—

రేపటి గురించి భరోసాలేదు—

నేను మా కమతంలో గోధుమలు, ఆవాలు, చెరకు పండించేవాడిని.

సమృద్ధిగా నీరు, ఎరువులు, విత్తనాలు దొరికేవి.

పంటకు మంచి రేటు దొరికేది.

అయితే కూలీలు దొరికేవారుకాదు.

యు.పి నుంచి, బీహారునుంచి వచ్చే కూలీలను ఉగ్రవాదులు కాల్చేసేవారు.

ఉన్న ఊరు వదిలి ఢిల్లీ వచ్చేస్తాను— పెళ్ళాం పిల్లలతో. యుద్ధం తప్ప వేరే ఏమీ చేతకాని ఈ 'సివిలియన్' దునియాలో ఒక ఫౌజీ 'వాచ్‌మెన్'గా తప్ప పనికిరాడు. అదీ దొరకలేదు.

ఓరోజు ఎందుకైనా మంచిదని ఢిల్లీ కేంట్ (కంటోన్మెంట్) వెళ్లాను. అక్కడ

## వింత పుష్పాలు



చైనాలో హవాంగ్ కౌంటీ ప్రాంతంలో 'పేచా' పర్వత ప్రాంతంలో రెండు చిన్న వృక్షాలపై 8 సెంటీమీటర్ల పొడవు, నాలుగు సెంటీమీటర్ల వెడల్పున్న పూలు విరిసి ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు అయినా అవి వాడలేదు, నేల రాలలేదు. ఇవి 1988లో పుష్పించాయి. ఈ పూలని వారా, శ్వాసకోశ వ్యాధుల్లో ఉపయోగిస్తారట. చైనా ప్రభుత్వం వీటి విశిష్టతని గుర్తించి 'పేచింగ్' వృక్ష శాస్త్రవేత్తలకి వీటిపై పరిశోధన చేయమని ఆదేశమిచ్చింది.

—అచ్యుతుని రాజ్యశ్రీ

కనిపించారు. మన బెహల్ సాబ్. బెహల్ సాబ్ కారులో వున్నారు. ఆయన పక్కనే పదహారేళ్ల అమ్మాయి.

"నమస్తే సాబ్!" అన్నాను అటెన్షన్‌తో నిలబడి సెల్యూట్ చేస్తూ.

బెహల్ సాబ్ చాలా మారిపోయాడు. జుట్టు పలచపడింది. తెల్లబడింది. వయసు మళ్లిన వాళ్లలో కనబడే వూబ శరీరం వచ్చింది.

"నువ్వు— నువ్వు—"

ఆయన శరీరంలో నాలాటి సిపాయిల్ని ఎందర్నో చూసి వుంటారు—

ఎలా గుర్తుంటుంది?

"సిపాయ్ హరిసింగ్— ఆర్టిలరీ— షక్కర్‌ఘడ్ ఆపరేషన్—1971."

ఆయన గబగబా కారు దిగివచ్చాడు.

"హరీ!— మేరా భాయి— కైసేహై—" అని నన్ను కౌగిలించుకున్నారు.

నన్ను కార్లో కూర్చోబెట్టుకొని ఇంటికి తీసుకువెళ్లారు. చాయ్‌లు తెప్పించారు. ఏం చేస్తున్నావని అడిగారు. పని కోసం వెతుకుతున్నానని చెప్పారు.

ఆయన ఒక క్షణం ఆలోచించి అన్నారు.

"ఆర్మీని నువ్వు వదిలినా నిన్ను ఆర్మీ వదలనంటోంది... శరత్‌కుమార్ అని ఆంధ్రా అతనికి ఓ ఆర్డర్లీని అపాయింట్ చెయ్యాలి... నువ్వయితే—"

"వద్దుసార్— ఆంధ్రా వాళ్లు చాలా కోపిష్టులట కదా! అవసరముంటేనే స్నేహంట. అవసరం తీరిన తర్వాత పట్టించుకోరట."

"నై... నై... వో అచ్చా ఆఫ్‌సర్ హై— ఓ పని చేద్దాం— మనం అతని క్వార్టరుకు వెడదాం—"

మనం వచ్చిన పని చెప్పవద్దు. నువ్వు అతన్ని గమనించు. నచ్చితే పనిలో చేరు—"

"సాబ్— ఆర్డర్లీ అంటే వంటా వార్పూ, లాండ్రీ, ఊడవడం ఇవే కదా—"

"బయటకన్నా ఇది డిగ్నిఫైడ్— యాన్ ఆర్మీమెన్ సర్వింగ్ అనదర్ ఆర్మీమెన్—"

అలా మేమిద్దరం మీదగ్గరకు వచ్చాం—

అప్పుడే మిమ్మల్ని చూసాను. ఆంధ్రాస్ అంటే వుండే దురభిప్రాయం నాకు తొలగిపోయింది.

అంతకుముందు ఏం జరిగిందో తెలుసా సార్!

తలుపు తియ్యగానే నేను మిమ్మల్ని చూడలేదు. కల్నల్ కుర్చీలో కూర్చోగానే నేను ఓ మూల సోఫాలో కూర్చున్నాను. మీరు బెహల్ సాబ్‌కు టీ కలుపుతున్నారు. వెనకనుంచి చూసాను సాబ్— అచ్చు మా 'స్మేర్' (సమీర్) లానే వున్నారు. ఇంకెక్కడి స్మేర్— పదిహేడేళ్ల క్రితం మాట. మీరు ఇటు తిరగే వరకు నాలో భావోద్రేకాన్ని ఆపుకోలేకపోయాను. మీరు ఇటు తిరిగి టీ కప్పులో ట్రేలో తీసుకు వస్తూంటే

అనిపించింది.

నా స్మేర్ ఇలా పునర్జన్మ ఎత్తాడా? అంటే పదిహేడేళ్లవాడయి వుండాలి.

ఆర్మీలో చేరే అవకాశ ంలేదు.

నన్ను నేను సంభాళించుకున్నాను. ఎవరూ చూడకుండా నా కన్నీటిని తుడుచుకున్నాను.

సాబ్! మీకా కథ తెలుసో లేదో కాని, మీరు నన్ను స్వంత అన్నలాగే చూసుకున్నారు. బెహెల్, మీరు నా సహోదరులు.

గతంలోకి వెళ్లిపోయి హరిసింగ్ వర్తమానంలోకి వచ్చి అన్నాడు.

''సబ్ సామాన్ లాయా సాబ్! పైసలు వద్దు. శలవు కావాలి...''


''ఇంత సడన్‌గా— ఎక్కడకు వెడుతున్నావ్— హరీ—''

హరిసింగ్ రెండు నిమిషాలు తటపటాయించి అన్నాడు.

''సాబ్! నేను ముసలి వాణ్ణయిపోతున్నాను. హృషీకేష్, హరిద్వార్, అలహాబాద్, పాట్నా, కాళీఘాట్ యాత్రలు చేయాలనుకుంటున్నాను. ఇవన్నీ గంగా మయ్యా ప్రవహించే పరమ పవిత్ర స్థలాలే. ఈ జీవితం ఎన్నాళ్లో ఎలా చెప్పగలం? వృద్ధాప్యం, రోగాలు చెప్పి వస్తాయి. చెప్పకుండా వచ్చేవి ఈరోజుల్లో చాలా వున్నాయి. మనం ఏ రైలులోనో తాపీగా ప్రయాణిస్తూ వుంటాం. తెల్లవారుఝామైతే నిద్రపోతూ వుంటాం.

బస్సయితే కిటికీ దగ్గరనుంచి వచ్చే చల్లగాలికి మూగన్నుగా నిద్రపోతూ వుంటాం.

అప్పుడవుతుంది పెద్ద విస్ఫోటం. మనకు ఆ చప్పుడు వినిపించే లోపల జరిగిపోతుంది. శరీరం తునాతునకలవడమో, శరీరాంగాలు తెగిపోవడమో, చనిపోవడమో— ఒకవేళ



బతికితే వికలాంగుడిగా, వ్యథతో, బాధతో జీవితాంతం— ఎవరిమీదో ఆధారపడి.
ప్రయాణిస్తున్నపుడే ఇలా జరగక్కర్లేదు.
కార్డో, కవరో కొందామని పోస్టాఫీసుకు వెళ్లినపుడు జరగొచ్చు మన వాళ్లను దింపడానికో, తెచ్చుకోడానికో స్టేషనుకు వెళ్లినపుడు జరగొచ్చు.
సూపర్ బజారుకు సరుకులు తెచ్చుకుందామని అనుకున్నపుడు జరగచ్చు."
కెప్టెన్ శరత్‌కుమార్ మనస్సు హరిసింగ్ చెప్పేమాటలు వినడంలేదు.
ఒక డ్రేగన్ తలమీద చంద్రవంకతో గడగడ వణుకుతున్న భారత మాతను మింగబోతూ వుంది.
"ఈ బాంబింగ్ ఎటాక్, హైజాకింగ్, కిడ్నాపింగ్ చాలా పాతబడిపోయాయి.
దే ఆర్ ప్లానింగ్ రియల్ టెక్నికల్ టెర్రరిజం—
నిన్న మధ్యాహ్నం కల్నల్ బెహల్ ఆఫీసులో జరిగిన సంభాషణ అది—
"రియల్ టెక్నికల్ టెర్రరిజం— వాట్ డస్ ఇట్ మీన్— సర్!"
బెహర్ వివరించాడు.
"DIABOLIC సర్! హౌ కెన్ దే డూ ఇట్—"
"దె కెన్ డూ ఎనీ థింగ్! బికాజ్ దే.ఆర్ Nt Ind ans-"
ATROCIOUS! మనం దీన్ని ఆపాలి—" బెహల్ నవ్వి అన్నాడు.
"ఆటమిక్ ఎక్స్‌ప్లోజన్ ఒక ఆర్మీ ఆఫీసర్ లేదా ఒక గ్రూప్ ఆపగలదా ఫర్‌గెటిట్—"
"దెన్—" శరత్
"G.O.C.H" బెహల్
"మీరేనా ఆ మాట అంటున్నది..." శరత్.....
హరిసింగ్ అన్నాడు వినయంగా
"సాబ్! వద్దంటే మానేస్తా— అంత ఆలోచన వద్దు..."
శరత్ తన ఆలోచనలకు ఫుల్‌స్టాప్ పెట్టాడు, "సారీ" అని,
"హరీ! పవిత్ర గంగానది వెంట నువ్వు యాత్ర చేస్తానంటే నేనెందుకు కాదంటాను. ఒక్కడివే వెడుతున్నావా?"
"ఇంకా ముప్ఫయి ఆరుమంది—"
"నేననేది— నీ భార్యా— పిల్లలూ—"
"వస్తున్నారు సర్! ఫణిక్కర్ ట్రావెల్స్‌లో టికెట్లు కొన్నాను. ఆ మధ్య పంటలు బాగా వున్నపుడు దీనికి అయిదు తులాల నెక్లెసు కొన్నాను సాబ్! అదిప్పుడు అక్కరకు వచ్చింది. వడ్డీ నెలకో రెండు రూపాయలు."
"హరీ! నీకు లీవు ఇవ్వను"



హరిసింగ్ చిన్నబుచ్చుకుని అన్నాడు.

''అదేమిటిసాబ్!''

''అవును— నన్ను చిన్న తమ్ముడన్నావ్! నన్నడగొచ్చుగా! బాబీ నగ తీసుకుంటావా! సరే! ఆ నగ నేను గిర్వీ పెట్టుకుంటాను— అది తీసుకొస్తే—''

"సాబ్" హరిసింగ్ శరత్ కాళ్ళు పట్టుకోబోయాడు.

"తప్పు హరీ! అన్న ఎప్పుడూ తమ్ముళ్ల కాళ్లు పట్టుకోరు— మార్వాడికి వడ్డీ కట్టడానికి సరిపోతుంది, నీ జీవితమంతా— ఆ నగ నీకు రాదు—"

శరత్ ఇచ్చిన డబ్బు హరి తీసుకున్నాడు.

హరిసింగ్ వెళ్ళిపోతూ అన్నాడు— "మళ్ళీ మూడు వారాల్లో వచ్చేస్తాను— అప్పుడు కలుస్తాను—"

కాని అతనికి తెలియదు— శరత్ అప్పటికి ఢిల్లీలో వుండడని.

ఈ దేశంలో కోట్లాది హరిసింగ్‌లకు ప్రాణప్రదమైన గంగానది, గంగా పరీవాహక ప్రాంతాలపై వెలిసిన ఎన్నో పుణ్యక్షేత్రాలు కలుషితం కాకుండా జరిపించే "ఆపరేషన్ సీల్డ్ బాటిల్—" సీక్రెట్ ఆపరేషన్‌లో హిమాలయాల్లో వుంటాడని—

శరత్ హరిసింగ్ భార్య నెక్లెస్ బ్యాంకు లాకర్‌లో వేసి 'కీ' ఒక కవరులో పెట్టి సీలు చేసి తన అడ్రసుకే పోస్టు చేసాడు.

**        **        **

"OPERATION SEALED BOTTLE"

కల్నల్ బెహల్ రెండోసారి అన్నమాటలు విచిత్రంగా వినబడ్డాయి.

శరత్ ఈ "సీల్డ్ బాటిల్" అన్న పదం ముఖ్యంగా బాటిల్ అన్న పదం ఒక హాస్యకథ కేప్షన్ వుంది.

"సీల్డ్ బాటిల్— ఓపెన్ బాటిల్— ఏంటిసార్— మా ఆంధ్రాలో ర॰ పేరుతో ఓ హాస్య నవల రాసే సమర్థులున్నారు. నాకు పత్రికలతో పెద్ద పరిచయంలేదు. ఎప్పుడైనా ఓ ఆంధ్రా ఫ్రెండ్ కన్పిస్తే వాళ్ల చేతుల్లో పత్రికలు తిరగేస్తూ వుంటాను. లెఫ్టినెంట్ దక్షిణామూర్తికి వీటిల్లో చాలా ఆసక్తి. తను రాస్తాడుట."

"మనం ఇక్కడకు వచ్చింది— పత్రికల్లో వచ్చే చీప్ నావల్స్ గురించి డిస్కస్ చెయ్యడానికి కాదు. దీసీస్ ఎ క్వశ్చన్ ఆఫ్ లైఫ్ అండ్ డెత్ ఆఫ్ ఎ నేషన్!... ఆఫ్ మిలియన్స్!"

బెహల్ కంఠంలోని సీరియస్‌నెస్‌కి అలర్ట్ అవుతూ అన్నాడు శరత్—

"I Wanted to bring lighter vein in the topic. But wrongly timed–"

"O.K" నవ్వుతూ అన్నాడు బెహల్— "పిచ్చి వెంగళాయిలా వుండే హిట్లర్ ప్రపంచాన్ని గడగడలాడించాడు, గుంటనక్కలాంటి శకుని కురు సంగ్రామంలో ఎన్నో అక్షౌహిణీల సైన్యం నాశనానికి కారకుడయ్యాడు. బిలీవ్ ఎనీ బడీ! Don't believe a joker"

ఎస్! సర్— ఇప్పుడు చెప్పండి— ఆ బాటిల్ సంగతి."

"నీకు తెలుసు— డ్రాగన్ ఎవరో— చంద్రవంక ఎవరో— ఇవి రెండు మన ప్రక్కలో

వాడియైన సూటియైన బల్లేలు'' బంగ్లావారే పరాజయంతో బుసకొట్టే దొకరైతే ఆసియాలో ఆ తర్వాత ప్రపంచంలో ఒకే ఒక్క సూపర్ పవర్ అవాలని ఆశించేదొకరు. వాటి ఆశకు మన అడ్డం.

అందుకే ఒక లాంగ్ రేంజ్ ప్లేన్ అమలు చేసాయి. అదే

OPERATION SEALED BOTTLE

మన ఇంటిలిజెన్స్ సేకరించిన సమాచారం ప్రకారం ఈ థర్డ్ ఎలయన్స్ దటీజ్ డ్రాగన్ ప్లస్ క్రిసెంట్ ఒక పన్నాగం పన్నాయి.

దీని ప్రకారం

దాదాపు ఒక అడుగు డయామీటర్‌తో వలయాకారపు ఒక సీసా, ఒక అడుగు ఎత్తులో తయారుచేసారు. అది అన్ బ్రేకబుల్ గ్లాసుతో తయారైంది. దానిలోపల ప్రీ ప్రోగ్రామ్డ్ కంప్యూటర్ విత్ రేడియో ఆక్టివ్ మెటీరియల్. రిమోట్ కంట్రోల్‌తో ఈ కంప్యూటర్‌కి ఆదేశాలివ్వవచ్చు—''

''ఇదంతా ఎందుకు?''

''పూర్తిగా విను— ఇది మాస్టర్ ప్లాన్. ఈ విషవలయంలో ఈ చివరా ఆ చివరా కలిస్తేగానీ విషయం బయటపడదు. అంతవరకు అది ఇన్నోసెంట్ లైన్స్! ఈ సీసాలో సిగ్నల్స్ రిసీవ్ చేసుకునే వ్యవస్థ. దాన్ని అమలుపరిచే వ్యవస్థా వున్నాయి.

రేడియో ధార్మిక గుణాలున్న పదార్థాలు ఆ సీసాలో నిక్షిప్తమై వుంటాయి.

ఎక్కడ్నుంచో సిగ్నల్స్ రాగానే కంప్యూటర్‌లోని చిప్ సర్క్యూట్ ఎక్టివేట్ అవుతుంది. దాని కౌంటర్ సిగ్నిల్స్‌తో రేడియో ధార్మిక పదార్థానికి వున్న కవచం అడ్డు తొలుగుతుంది.



## ఉపయోగం?

''టెంకాయవల్ల ఉపయోగాలేమిట్రా?'' ప్రశ్నించాడు టీచర్.

''గుళ్లో దేముడికి కొట్టవచ్చు!'' చెప్పాడు పూజారి కొడుకు.

''కొబ్బరి పచ్చడి చేస్కోవచ్చు!'' చెప్పాడు హోటల్ ప్రొప్రయిటర్ కొడుకు.

—గొంటు శ్రీనివాస్ (కడియం)

రేడియో ధార్మిక శక్తి నిరంతరం ప్రమాదకరమైన కిరణాలను ప్రసరింపజేస్తూ వుంటుంది. ఆ సిగ్నలు రిసీవు చేసుకోగానే కవచం అడ్డు తొలగి అతి ప్రమాదకరమైన కిరణాలు వాతావరణంలో ప్రవేశపెట్టబడతాయి.

ఇవి అక్కడున్న గాలిలో, నీటిలో, భూమిలో కలుస్తాయి. అక్కడి వాతావరణం కలుషితమవుతుంది. పంటలు పండే భూములు మరు భూములుగా మారతాయి. పళ్ళనిచ్చే చెట్లు ఎండి మోడువారతాయి. అక్కడి గాలి విష తుల్యమవుతుంది.

అక్కడి నీరు త్రాగడానికి వీలులేకుండా మారిపోతుంది. విధిలేక ఆ నీరు తాగిన మృగాలు, మనుషులు, రకరకాల దీర్ఘవ్యాధులకు గురై నిర్వీర్యులైపోతారు. వారిలో ఉత్పాదకశక్తి నశిస్తుంది. మృగాలు, పశువులు పునరుత్పత్తి శక్తిని కోల్పోతాయి.

మనుష్యులలో వికృతాకారులు పుట్టుకొస్తారు.''

''సర్! టీ—'' అంటూ బేరర్ లోపలికి వచ్చాడు.

''యూ ఫూల్! ఎందుకొచ్చావ్— యూ సన్ ఆఫ్ ఎ గన్— బ్లడీ సన్ ఆఫ్ ఎ బిచ్—'' ఆవేశంగా వూగిపోతూ అరిచాడు బెహల్.

శరత్ కుమార్ అవాక్కయిపోయాడు. ఎందుకింత ఆవేశం ఈయనకు.''

ఇప్పుడేమయిందని!

బెదిరిపోయి వెళ్లిపోయాడు బేరర్!

''కల్నల్! వై ఆల్ దిస్!''

బెహల తన కంపోజర్ నెమ్మదిగా సంపాదించి, అన్నాడు.

''ఐ డేడ్ దేర్ ఆర్ స్పయిస్ హియర్! ఇక్కడ దేశద్రోహులున్నారని నా అనుమానం—''

''ఇప్పుడు చెప్పండి—'' శరత్ అన్నాడు.

''ఇలాంటివి రెండు బాటిల్స్ ఈ మధ్యనే మన దేశానికి వచ్చాయి. ఒకటి హిమాలయాల్లో వాయవ్య దిశలో పెట్టారు. రెండోది నాసిక్‌లో.

ఈ డెడ్లీ బాటిల్స్ ఆపరేట్ అయితే వాయవ్యనుంచి తూర్పుగా ప్రవహించే గంగా, యమునా కలుషితమవుతాయి. కొంతమేర సట్లెజ్, చీనాబ్‌లు కూడా భారతదేశానికి వెన్నెముక అవదగిన గంగా యమునా పరీవాహక ప్రాంతం కలుషితమై పోతుంది. ముఖ్యమైన ఆహారపు పంటలు, గోధుమ, కొద్ది మొత్తంలో వరి, పప్పు దినుసులు, వేరుశనగ, నువ్వులు, వాణిజ్యపంటలైన పొగాకు, పత్తి, చెరకు పూర్తిగా నాశనమవుతాయి. ఈ నదీ తీరాల వెంబడివున్న అభయారణ్యాలు అంతరిస్తాయి.

జనం ఎక్కువగా గుమికూడే పుణ్యక్షేత్రాలు ఎక్కువ ఈ నదీ తీరాన్నే వున్నాయి. హరిద్వార్, హృషీకేష్, త్రివేణీ, సంగమం, వారణాసి, పాటలీ, కాళీఘాట్ ఇలా

ముఖ్యమైనవి గంగానదికి. ఆగ్రా, మధుర, ఢిల్లీ యమునానది వడ్డునే కదా వున్నాయి.

జీవనాడుల్లాంటి ఈ రెండు నదులు హిమాలయాల్లోనే కదా పుట్టేది.

“భారతదేశమంటే ఈ “హిందీ హార్ట్‌లేండ్” ఒక్కటే కాదుగదా! దక్షిణాన తమిళనాడు, కేరళ, కర్నాటక, మహారాష్ట్ర”— శరత్ అన్నాడు.

“ముందే చెప్పాను. కేప్టన్— వాళ్లు రెండు బాటిల్స్ తయారు చేసారని, రెండోది ఎక్కడ పెట్టారో తెలుసా—”

“నాసిక్‌లో అని చెప్పినట్టున్నారు—”

“అవును— దక్షిణాన గంగానది అంత పవిత్రమైనదీ అంత గంభీరమైనది గోదావరి.

బొంబాయికి ఈశాన్యంగా ఏభై మైళ్ల దూరంలో త్రయంబకమనే గ్రామం వుంది. అక్కడ చిన్ని నీటి బుగ్గలా పుట్టింది గోదావరి. ఆగ్నేయంగా కొన్ని వందల మైళ్లు ప్రవహించి, మంజీరా, శబరి, ప్రాణహిత మొదలైన ఉపనదులను కలుపుకొని రంపచోడవరం పడమటి భాగం చేరుకొని కొంత పశ్చిమంగా ప్రవహించి ఎత్తయిన పాపికొండల మధ్యనుండి ఉరకలు వేస్తూ ముందుకు పరుగు పెడ్తుంది. యవ్వనంలో వుండే తెగువ ఉత్సాహం ఆ గోదావరిది, అక్కడి గోదావరి పొడవు సిరఫ్ రెండు వందల గజాలే. ఇలా ఏడు మైళ్ళు ప్రవహించి నడి వయస్సుకు చేరుకుంటుంది నాలాగా. నలభై మైళు ప్రయాణించి భద్రగిరి వాసుని స్తుతించి రాజమండ్రి చేరుకుంటుంది. అక్కడినుండి వానప్రస్తం అప్పుడే వదిలిన సన్యాసినిలా ఆధ్యాత్మ రామాయణం గానం మౌనంగా చేసుకుంటూ, సప్తఋషుల నామాలను తన పేరుకు తగిలించుకుంటుంది. ఇక్కడ సంసారాన్ని వీడిపోయే విరాగిలా రెండు పాయలుగా విడిపోతుంది. తూర్పు గోదావరికి గౌతమి అని పశ్చిమ గోదావరికి వశిష్ట గోదావరి అని పేర్లు.



## గానకచేరి

తమిళనాడు తిరువళ్ళోరికి చెందిన హాజీ, రాజేశ్వరన్, విశ్వామిత్రన్ అనే ముగ్గురు యువకులు ఈ మధ్య అన్నా ఆడిటోరియంలో *18* రోజులు ఏకధాటిగా *601* పాటలు పాడి శ్రోతుల చెవితుప్పు వదలగొట్టారట. ముగ్గురు ఒక్కసారి కూడా విశ్రాంతి తీసుకోకుండా ఆస్ట్రేలియాకు చెందిన సడ్‌హక్ హోస్ట్ అనే అతను నెలకొల్పిన *300* గంటల ఏకధాటి పాటల రికార్డును బద్దలుకొట్టారు.

—అమ్యాతుని రాజ్యశ్రీ

శరత్‌కుమార్! నువ్వు ఇప్పుడు పాపికొండల గోదారివి. అందుకే నిన్ను పిలిపించాను...

"యు కమాండ్ సర్! ఐ విన్ డూ ఇట్—" గంభీరంగా పలికేడు శరత్—

బెహల్ దీర్ఘంగా వూపిరి పీల్చి అన్నాడు.

"నువ్వు మౌంటెనీరింగ్ శిక్షణ కోసం అప్లయి చేసావా?"

"ఎస్ సర్! కాని పూర్వానుభవం లేదని కన్సిడర్ చెయ్యలేదు—"

"అది నీకు దొరుకుతుంది. మేలో వెళ్ళే ఎస్సాల్ట్ గ్రూప్ ఆఫ్ కాంచన జంగలో నువ్వూ వుంటావ్—"

"సర్! ఒక్క నెలలో— ఇది మార్చి— రెండు నెలల్లో వీలవుతుందా... సర్—" ఆతృతగా అన్నాడు శరత్!

"యూ ఆర్ బ్రిలియంట్— యూ విల్ విన్—"

"సర్— OPERATION SEALED BOTTLE"

"అదే చెప్తున్నాను. డిసీస్ సీక్రెట్— డెడ్లీయస్ట్ సీక్రెట్—"

"ఇట్ విల్ రిమెయిన్ సో—"

"హిమాలయాల్లో ఆ రెండో బాటిల్ ఎక్కడుందో తెలుసుకుని దాన్ని డీ—యాక్టివ్ చెయ్యాలి—"

"మరి మొదటిది—"

"అది మనవాళ్ళు పట్టుకున్నారు—"

** ** **

హిమాలియన్ మౌంటెనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ డెహ్రాడూన్‌లో వుంది. ఢిల్లీ నుంచి రవాణా సౌకర్యాలు బాగానే వున్నాయి. డార్జిలింగ్‌కి డెహ్రాడూన్ మెయిల్ తెల్లవారుతూనే చేరింది గమ్యస్థానానికి. శరత్‌కుమార్ ఫస్ట్ క్లాస్ కాంపార్ట్‌మెంట్‌లో నుంచి దిగాడు. టాక్సీలో సరాసరి ఇనిస్టిట్యూట్‌కి వెళ్లాడు.

ఇంకా ఆఫీస్ స్టాఫ్ రాలేదు.

ఎవరో ఒక ముసలాయన గేటు ముందు పచార్లు చేస్తున్నాడు.

శరత్ కుమార్ అడిగాడు ఆయన్ని

"జంటిల్మన్! ఆఫీసు ఎప్పుడు తెరుస్తారు?"

"ఏం కావాలి?"

"వాట్ డూ యూ మీన్! నేనడిగినదానికి సమాధానం అది కాదు—"

"నేనెందుకు చెప్పాలి?"

"వెల్— వెల్— చూడండి. మీరిక్కడున్నారు? మీకు తెలుసేమోనని అడిగాము—"

"నువ్వా ఇక్కడే వున్నావు?"

"ట్రూ— ట్రూ— నేను రైలు దిగి ఇప్పుడే వస్తున్నా—"

"నేను ప్లేను దిగి ఇప్పుడే వస్తున్నా—"

"సారీ— మీారడిగే పద్ధతి చూసి మీారే బాస్ అనుకోగ్రలు— వెళ్లండి— ఈ సమాధానాలు నేను మేనేజ్ చేస్తా—"

ఆ ముసలాయన గొణుక్కుంటూ వెళ్లిపోయాడు.

ఇన్‌స్టిట్యూట్ అంటే హాస్టల్ కూడా వుండాలి కదూ. ఇక్కడెవరూ లేరు. చాలా చలిగా వుంది.

పొగమంచులో ఎవరో ఛరుగెత్తుకుంటూ వచ్చారు.

"సాబ్? మీారేనా ష్రత్ (శరత్)—"

"హా..."

"బెహ్లా సాబ్ సే తార్ ఆయా— మై యహాకా కేర్ టేకర్— మీా గది సిద్ధం చేసి వుంచా— మీా గురించి స్టేషన్‌కు వచ్చా— మీారప్పటికే వెళ్లిపోయారు" అన్నాడా వ్యక్తి.

రూములో దిగిన తర్వాత కేర్ టేకర్ని అడిగాడు శరత్—

"ఎవరయ్యా ఆ తలతిక్క ముసిలాడు— ఈ ఆఫీసు ఎప్పుడు తెరుస్తారంటే— ఏం కావాలీ అంటాడు—"

"ఆయనాండి. ఈ ఇన్‌స్టిట్యూట్ ఎక్సిక్యూటివ్ మెంబర్ సెక్రటరీ రాంకింకర్."

శరత్ ఆయన్నే కలుసుకోవాలి— ఇంకో గంటలో



ఆవిర్లుకక్కే వేడి నీటితో స్నానం చేసి కేర్ టేకర్ పంపిన టిఫిన్ తిన్నాడు.

గోధుమ పరాఠీ. ఆలు కా సాగ్—

పాట్ నిండా టీ.

కప్పుమీద కప్పు లాగిస్తూ ఆలోచిస్తున్నాడు శరత్. కల్నల్ బెహల్ ఈ పని నాకే ఎందుకు అప్పగించాడు?

ఇంత పెద్ద మిలిట్రీ—

ఇంటెలిజెన్స్ ఫోర్స్—

తనకా మౌంటెనీరింగ్‌లో ఓనమాలు రావే—

వై పిల్ ఆన్‌మీ— నన్నే ఎందుకు?

అప్పుడు హఠాత్తుగా గుర్తుకు వచ్చింది.

కాలం గాయాన్ని మాన్పవచ్చు!

కాలం గాయాన్ని తిరిగి రేపవచ్చు!

తిరిగి రానిది కాలం!!!

క్రూరమైనది, దయలేనిది, సర్వభక్షకి!!!

చిత్రమైనది కాలం!

మొగ్గను పువ్వుగా చేస్తుంది!

పువును వాడ్చి, మాడ్చి, నేల రాల్చి మట్టిపాలు చేస్తుంది—

తనకప్పుడు ఎనిమిదేళ్లు!

ఇండో—పాక్ వార్ 1971.

స్టార్ ఫైటర్లు, శాబర్ జెట్స్, పేటన్ టాంక్స్ ఒకవైపు—

గ్నాట్స్ (నాట్స్), మిగ్స్, విమానాలు, విజయటాంక్స్ ఒకవైపు—

ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్స్— సబ్ మెరీన్స్

స్కూలు నుంచి రాగానే అయిదు గంటలకు ఆరుగంటలకు హిందీ, ఇంగ్లీషు న్యూస్ వినడం, ఏడు గంటలకు తెలుగు వార్తలు, న్యూస్‌పేపర్ విశేషాలు వినడం—

అదంతా ఒక ఎనిమిదేళ్ల వాడికి ఎక్సయింగ్ లైవ్స్!

వయసు కన్నా ఎక్కువ Precocity!

అందరిపిల్లలూ లోకల్ క్రికెట్ ఆడుతూ వుంటే తనుమాత్రం ఇలా విడిగా వుండడానికి కారణం?

ఉంది!

తన అన్న పి.వో సతీష్ ఆ సమయంలో ఆ యుద్ధంలో పాల్గొనడమే!

తూర్పు రంగంలో చిట్టగాంగ్, ఢాకలమీద బాంబు దాడులు జరిపి చిన్న చిన్న గ్నాట్స్ మీద విజయవంతంగా తిరిగి వచ్చేవాడు.

అమెరికన్ శాబర్ జెట్స్ స్టార్ ఫైటర్స్, ఈ చిన్ని కందిరీగలకు భయపడిపోయేవి.

యుద్ధం మొదలైన పన్నిండోరోజు— ఒక టెలిగ్రామ్ ఈస్ట్రన్ కమాండ్ షిల్లాంగ్ నుంచి సతీష్ బికేమ్ మారటీర్—''

ఆ తర్వాత నాలుగోరోజు పోస్టులో ఉత్తరం డెబ్బయ్ కోట్ల జనాభాను ఒక్క తాటిమీద నడిపిన ఒకే ఒక్క ఉక్కు మహిళ దగ్గరనుంచి స్వ సంతకంతో.

Your son made us all proud... India shall ever remember him for this supreme sacrifice....''

కన్నులు నిండిన కన్నీరు.

అన్న వీరమరణం ఒక పక్క—

ఆ వీరనారి స్వదస్తూరితో రాసిన ఉత్తరం ఒక ప్రక్క.

ఆ ఉత్తరాన్ని పదే పదే చదువుకున్నాడు.

హరిసింగ్ తమ్ముడు సమీర్, మనోజ్‌లు అదే సమయంలో పోయారు.

హరిసింగ్‌కు తనెందుకు చెప్పలేకపోయాడు— తన్న పైలట్ ఆఫీసర్ సతీష్, అదే యుద్ధంలో పోయాడని తనకు తెలుసు.


కాలం క్రూరమైంది.

''సుప్రీం సాక్రిఫైస్— మై ఫుట్'' అనడంలేదూ.

ఈ తరం జనం.

ఎవరికి గుర్తున్నారు వాళ్ళు?

ఎందుకంత ఆశ్చర్యం ఎవరికీ గుర్తులేదు.



## ఎవరో!

అశ్విని అనూరాధని అడిగింది. ''అమ్మవు కాబోతున్నందుకు సంతోషించక అలా ఆలోచిస్తున్నావేమిటే?''

''ఆ... వాళ్ళ ఎవరా అని!'' అంటూ నాలిక్కరుచుకుంది అనూరాధ.

—డి.సత్యమూర్తి (వా॥ దేవుపల్లి)

ఆ తరువాత వారంరోజుల్లో యుద్ధం ఆగిపోయింది. దినపత్రికల్లో పెద్ద పెద్ద హెడ్డింగులు.

ఆంధ్రకి పైలట్ ఆఫీసర్ సతీష్!

శత్రువు గుండెల్లో బాకై గుచ్చుకున్న మన సతీష్!!

ఆంధ్ర మాత ముద్దుబిడ్డ అమరుడయ్యాడు!!!

కనీసం ఈ హెడ్డింగులు పెట్టిన సబ్ ఎడిటర్లకైనా గుర్తుందా సతీష్ గురించి.

అందుకే ఎవరికీ చెప్పదు తను

తరువాత ఎందరెందరో తమ ఇంటికి వచ్చారు. ఫ్రీ ఇల్లు—స్థలాలు—ఉద్యోగాలు

"మేముండేది ఇద్దరం. ఇదిగో ఈ కుర్రకుంక శరత్. వాడికి ఉద్యోగం ఇంకా పదేళ్ళనాటి మాట. అప్పుడు గుర్తుంచుకుంటే చూద్దాం. స్థలాలు, ఇళ్ళు ఇంకా ఎందుకు ఉన్నది చాలు" అమ్మ నిర్వేద మంత్రం.

ఏళ్ళు భారంగా గడిచిపోయాయి.

కాలేజీ చదువు పూర్తిచేసి ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంటుకు వెళితే సెలెక్ట్ అవలేదు.

"ఐయామ్ బ్రదర్ ఆఫ్ పి.ఓ.సతీష్" అని చెప్పినా కూడా.

ముసిముసిగా నవ్వి అన్నాడు ఆఫీసర్.

"సో యూ ఆర్ సో యామ్ ఐ. ఐ యామ్ బ్రదర్ ఆఫ్ ఎయిర్‌మార్షల్ ఛీంసింగ్"

సుప్రీం సాక్రిఫైస్ నవ్వుల పాలయింది.

అదీ కాల మహిమ.

ఆర్మీలో కమిషన్ దొరికింది తర్వాత. ముందు నీలగిరిలోను, ఆ తరువాత 'స్లా'లోను వెంటనే వెంట శిక్షణ అప్పుడు తట్టింది చిలిపి ఆలోచన!

ఆ ఉత్తరం వ్రాసినప్పటి నుంచి ఎన్నో మార్పులు ఆమె జీవితంలో పదవి పోయింది. పార్టీ దెబ్బతింది. కన్నకొడుకే పోయాడు.

అపాయింట్‌మెంట్ తీసుకుని ఆమెను కలిసాడు.

ఒక దశాబ్దం తరువాత ఆమె వ్రాసిన ఉత్తరం ఆమెకే చూపించాడు.

"ఐ యామ్ బ్రదర్ ఆఫ్ పి.ఓ. సతీష్. ఐయామ్ ఇన్ ఆర్మీ యాజ్ లెఫ్టినెంట్"

"చాలా సంతోషం., మీ అన్న జీవితం ఇలా ముగిసినా నువ్వు మళ్ళీ ఆర్మీలో చేరడానికి సంకోచించలేదన్న మాట"

"సంకోచం లేదు మాడం. కాని ఒక్క విషయం"

"చెప్పు శరత్" అందామె చిరునవ్వుతో

కళ్ళలో అలసట కనబడుతోంది. తీక్షణత తగ్గలేదు.



''దేశం కోసం త్యాగం అన్న దాంట్లో నాకు అర్థం కనపడంలేదు'' అని రిక్రూట్‌మెంట్‌లో జరిగిన నా అనుభవం చెప్పాను.

ఆమె విచారంగా నవ్వి అంది.

''ఎస్ విలువలు మారిపోతున్నాయి. జారిపోతున్నాయి. అదే నాకు భయంగా వుంది.

ఎనీవే నీ అడ్రసివ్వు. ఐ వాంట్ యూ యూజ్ మై పర్సనల్ ఫోర్స్" ఎడ్రసిచ్చాడు శరత్.

ఆరోజు సంభాషణ మర్చిపోయాడు శరత్.

ఒక నాలుగు వారాలలోపే—

యూనిట్ ఆఫీస్‌కు హెడ్‌క్వార్టర్స్ నుండి ఉత్తరం "స్పేర్ లెఫ్టినెంట్ శరత్."

హెడ్‌క్వార్టర్స్‌కు తనను ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేసారో శరత్‌కు తట్టలేదు.

ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నావీలలో బదిలీలు సర్వసాధారణం. అది డ్యూటీలో ఒక భాగం దానికి అలవాటు పడిపోతారు వాళ్ళు.

శరత్ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేసాడు.

అప్పుడు తెలిసింది...

"ఐ వాన్ట్ యూ ఇన్ మై పర్సనల్ ఫోర్సు—"

పి.ఎమ్. పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ — తను, శరత్ చాలా ఎక్సయిటింగ్‌గా ఫీలయ్యాడు. ఎక్కడి ఆంధ్రా! ఎక్కడ అనామకమైన తన వూరు. ఏమిటి తన బ్యాక్ గ్రౌండ్!! మళ్ళీ అంతలో అనుమానం. పి.ఎమ్‌కి అంగరక్షకుడిగా తనా...? సుప్రీం సాక్రిఫైజ్ గురించి తను హేళనగా మాట్లాడిన దానికి కౌంటర్‌గానా ఇది!... అంటే మెరిట్ ప్రకారం తనీ పోస్ట్‌కు అర్హుడుకాడే! IS IT NEPOTISM?

ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మొదలయింది.

తల్లికి ఉత్తరం రాశాడు. పి.ఎమ్ పర్సనల్ గార్డ్‌గా వుంటున్నందుకు.

ఆవిడ తిరిగి జవాబు వ్రాసింది. తనకు పి.ఎమ్ అంటే ఎంతో అభిమానమని, తను పర్సనల్‌గా ఆవిడను చూడడం ఈ జన్మకు వీలుపడదని అనుకున్నానని, తన కొడుకు ఆమెకు అంగరక్షకుడిగా వున్నందుకు సంతోషంగా వుందని.

ఊరంతా తెలిసిపోయినట్టుంది—

వైజయంతి కూడా వ్రాసింది. 'ఇరవై నాలుగు గంటలూ అంటి పెట్టుకునే వుండాలా?"

తిరిగి అందరికీ జవాబులు వ్రాసారు.

"ఇరవై నాలుగు గంటలు అవసరంలేదు. షిఫ్టు ప్రకారం పని చెయ్యాలి. నాలాటి వాళ్ళు ఇంకా చాలామంది వున్నారని—"

మళ్ళీ జవాబు వచ్చింది.

నువ్వు 'గుంపులో గోవిందా'లా ఒకడివా. ఇంకా నువ్వు ఒక్కడివే అనుకున్నాను — నిరాశ ధ్వనించింది వైజయంతి ఉత్తరంలో.

శరత్ వైజయంతి అమాయకత్వానికి నవ్వు వచ్చింది. కొన్ని వందల మైళ్ళ దూరంలో ప్రశాంత గోదావరి తీర గ్రామాల్లో నివసించే టీనేజ్ అమ్మాయికి పి.ఎమ్. సెక్యూరిటీ

గురించి ఎలా తెలుస్తుంది? ఆ మాటకొస్తే, అక్కడుండే మేధావులకు కూడా తెలియకపోవచ్చు.

కళ్ళు మూసినా తెరిచినా, నిరంతరం తలపులలో మనసులో వుండే ఇద్దరే మనుషులు శరత్‌కు. గోల్కొండ వజ్రాల్లా విలువైన వాళ్ళు.

కాలం విసిరిన పెనుతుపానులను, ఉప్పెనలను తట్టుకుని, వానకు ఎండకూ ఎదురునిలిచి, చివికిపోయినా, అలిసిపోని అమ్మ...

రెండు... పూచిన గుమ్మడి పాదులా, పండిన ఓ ఎ చేనులా, పచ్చగావున్న జనప పొలంలా, పచ్చటి పూలతో, గాలికి వూగుతూ నిండుగావున్న అరటిదవ్వలా, అందంగా, అమాయకంగా, చిరుకోపంతో, తెలిసీ తెలియని తనంతో — కారుమబ్బుల మధ్య మెరుపులా, తళుక్కున మెరిసే కళ్ళతో, కళ్ళ కాటుకతో, కాటుక లాటి వత్తయిన తలకట్టుతో, నేలనుంచి అప్పుడే తీసిన పసుపు దుంపల పసిమితో, తెలుగుదనం ఉట్టిపడే వస్త్రధారణతో, శరదృతువులో గోదావరిలో మెల్లగా, హోరుతో గలగలా మనే వైజయంతి.

వైజయంతి ఇందవిల్లివారి అమ్మాయి. తనతోపాటే స్కూలు ఫైనల్ వరకు చదివింది. లెక్కల్లో అపార ప్రజ్ఞ కనపరచిన ఆ అమ్మాయి చదువు అక్కడే ఆగిపోయింది. అమ్మాయి కదా!

మొదటిసారి వార్షిక శలవులకు (Annual leave) ఇంటికి వెళ్ళినప్పుడు, పరుగున వచ్చి అడిగింది.

"శరత్! నువ్వు మిలిటరీలో చేరావు గదా! భయం వేయలేదూ—"

"ఎందుకు?"

## పిడుగు



అమెరికాకు చెందిన 'గ్రేస్‌స్కాట్' పిల్లాడు కాదండి. చిచ్చర పిడుగు! ఒక సంవత్సరం పిల్లాడిగా వున్నప్పుడు సంగీతం, సినిమాలు అంటే చెవులు కోసుకునేవాడట. నాలుగవ ఏటనే ఒక ఫిల్మ్‌ని నిర్మించాడట! తన ఆరవ ఏట ఇప్పుడు ఫిల్మ్ డైరెక్టర్ అయ్యాడు. అమెరికాకు చెందిన యూనివర్సల్ స్టూడియో ఈ బుడతగాడ్ని మంచి జీతం ఇచ్చి తన సంస్థలో ఉద్యోగిగా నియమించింది. ఈ ప్రతిభకు దంగైపోతున్నారట కొమ్ములు తిరిగిన పెద్ద పెద్ద నిర్మాతలు, డైరెక్టర్లు.

—...తుని రాజ్యశ్రీ

''అక్కడ అందర్నీ చంపేస్తారట కదా!'' నవ్వి, అన్నాడు శరత్—

''అక్కడ అందర్నీ ఎవరు చంపుతారు?''

''ఏమో! బాబూ! నాకు భలే భయం వేసింది. రోజూ పీడకలలు నీకేమయినా అవుతుందేమోనని—''

శరత్‌కు తెలుసు—

మాటలలో చెప్పకూడనిది ప్రేమ. ముత్యపు చిప్పలో నీటి బిందువులాంటి దాన్ని, చేతిలోకి తీసుకోడానికి ప్రయత్నించకూడదు. భాషకు అతీతమైన భావనే ప్రేమ. దాన్ని భాషగా మార్చడానికి ప్రయత్నించగానే దాని పవిత్రత పోతుంది. రెండు హృదయాలు మాటాడుకునే లిపిలేని, శృతి, శ్రవణంలేని భాష అది. డోన్ డెల్యూడ్ ఇట్!

అంతరంగంలో నిర్ఝర ఘోషాయుతమైన వారధీ సమూహాల కోలాహలం. పెదవి దాటి, ''నాకు భలే భయం వేసింది— '' అవి పేలవంగా వచ్చింది.

అది శరత్‌కు తెలుసు.

శీతాకాలపు చిరు చలి...

స్వచ్ఛమైన చల్లటి గాలికి తలలూచే కొబ్బరి చెట్లు.

గుసగుసగా మాట్లాడుకుంటూ సాగిపోయే నదీ జలాలు. అందులో అక్కడో పడవ — ఇక్కడో తాటి బెండు.

నిశ్శబ్దం.

జొన్న చేల్లో అల్లరిచేసే పిల్ల పక్షుల కిలకిలలు తప్ప—

చెంగున గుంపులుగా లేచి మరలా నీటిలో డైవ్ చేసే చేపల సమూహాల బుడుంగు శబ్దాల తప్ప — మలివెచ్చటి సూరీడు ఇవన్నీ చూస్తూ ఆకాశంలో కదలకుండా పడివున్న సమయంలో—

నేలమీద చిన్న గుడ్డ పరిచి కూర్చున్న శరత్‌తో అంది వైజయంతి.

''ఇక ఆగనంటున్నారు పెద్దవాళ్ళు—''

శరత్ వైజయంతికేసి చూసి అన్నాడు.

''ఓ మిలిట్రీ వాడికి మీ వాళ్ళు పిల్లనిస్తారా?—''

'అదే భయంగా వుంది. పన్నెండేళ్ళ క్రితం మీ అన్న సతీష్, మరణం సంగతి మా వాళ్ళకింకా గుర్తుంది. అందుకే వెనకంజ వేస్తున్నారు—''

''మిలిట్రీ గురించి జనంలో చాలా అపోహలున్నాయి. నేను మీ అన్నతో మాట్లాడుతాను. వాడెక్కడున్నాడిప్పుడు...''

''మా వ్యాపారమే — కొబ్బరికాయలు బేరం చేస్తుంటాడు... ఇప్పుడు పాలకొల్లులో వున్నాడు— ఆదివారాలు వస్తూ వుంటాడు—''

''సరే... పెద్ద వాళ్ళకంటే వీడితో మాట్లాడితేనే మంచిదనుకుంటాను—''

"ఏమో!—"

తలపులు క్రమంగా తరిగిపోతున్నాయి.

శరత్ వైజయంతి అన్నను కలిసాడు. అతనికున్న అపోహలు పోగొట్టిపోయి మరిన్ని కొత్త అపోహలకు చోటిచ్చాడు.

వైజయంతి అన్న దృష్టి వేరేవుంది. జన్వూరులో రైస్‌మిల్ ఓనర్ వెంకటయ్య కొడుకు రామలింగేశ్వర్‌తో ఆమె పెళ్ళి జరిపించాలని.

శరత్ అనుకోనిది మరోటి జరిగింది.

వైజయంతి తండ్రికి మిలిట్రీ గురించి కొంత తెలుసుట. విచిత్రమైన విషయం **ఒకటి** బయటపడింది.


ఆయన సిపాయిగా చేరి నెలరోజులు శిక్షణ తర్వాత పారిపోయి వచ్చాడుట — ఆ తిండికి పరిసరాలకు తట్టుకోలేక.

ఆరోజుల్లో బ్రిటిష్ పోలీసులు ఆయనకోసం తిరిగేవారట. వాళ్ళు వస్తున్న విషయం మునసబు ముందే ఉప్పందించేవాడు.

స్వాతంత్ర్యం రావడంతో బహుశా "DESERTER" కేసులన్నీ మూసేసి వుంటారు..

ఆయన, ఆయన భార్య ఈ సంబంధానికి ఒప్పుకున్నారు.

"చూడు శరత్! మేము పాత సంప్రదాయాలతోపాటు, విధిని, విధి విధానాన్ని నమ్మేవాళ్ళం. ఆర్మీలోవున్న వాళ్ళంతా అల్పాయుష్కులు కారు. సివిలియన్సందరూ



పూర్ణాయుష్కులు కారు. మా పెద్దవాడికి ఈ పెళ్ళి సుతరామూ ఇష్టం లేదు. కుటుంబ పెద్దగా తీసుకున్న నిర్ణయం ఇది. నన్ను నవ్వుల పాలు చెయ్యవు కదా —'' వైజయంతి తండ్రి గద్గదస్వరంతో శరత్‌తో అన్నప్పుడు, శరత్‌కు అర్థం కాలేదు.

''నాకే అర్థం కావడంలేదు. మీరు ముహూర్తం నిర్ణయించి కబురు చేయండి నేను వచ్చేస్తాను...''

''ఈరోజు నువ్వు వెళ్ళిపోతున్నావు.... నవంబరు మొదటి వారంలో నిశ్చితార్థం చేసుకోడానికి మంచి ముహూర్తం. వైశాఖంలో మంచి ముహూర్తాలున్నాయి. పెళ్ళికి, అప్పుడు వేసవి కాబట్టి దారులు ఆరివుంటాయి. స్కూళ్ళకు సెలవులు. మా మనుమనులు, మనమరాండ్రు వేడుకగా వస్తారు. తెలుసుగా నాయనా — నేను బహుకుటుంబీకుడ్ని...''

''నవంబరు మొదటి వారంలో కదా — వెళ్ళగానే సెలవు పెట్టేస్తాను. ఇప్పుడే రైలు రిజర్వేషన్ చేసుకుంటాను. నవంబర్ రెండో తారీఖున ఇక్కడుంటా — మీరేం వర్రీ అవకండి—''

అదే ఆఖరిసారి ఆయనతో మాట్లాడటం.

వైజయంతి బస్సు స్టాండువరకు వచ్చింది. ఆమెకంటే ... నీడలు, పెల్లుబుకుతున్న గంగా యమున నదులను గుర్తు తెస్తున్నాయి.

''వైజయంతీ! నవంబరు రెండో తారీఖున నేనిక్కడ...టా — ఇప్పుడేమీ యుద్ధవాతావరణం లేదు — సెలవు దొరుకుతుంది. పైగా పి.ఎమ్.కి నేనంటే ప్రత్యేకమైన అభిమానం. నా పర్సనల్ విషయాలు అడుగుతూ వుంటుంది — ''మేడమ్! నేను వైజయంతిని వివాహం చేసుకుంటున్నాను — అని చెప్తే—'' షి విల్ బి హేపీ — ఎంత పి.ఎమ్ అయినా ఆమె కూడా ఒక తల్లి కదా — కొడుకులా ఆదరిస్తున్న నన్ను ఒక ఉద్యోగస్థుడిగా ఎప్పుడూ చూడదు — ... ఆల్‌రైట్ — నే వస్తా.''

అదే ఆఖరిసారి వైజయంతిని నిండు గులాబీలా చూడడం.

ఆ ప్రక్కనే వుంది — దూరంగా ఆ ఇద్దర్నీ మౌనంగా ఆశీర్వదిస్తూ — శరత్ తల్లి.

ఏ నిమిషానికి ఏమి జరుగుతుందో ఎవరూ వూహించలేరు.

* * *

ఒరిస్సా—

కళింగ దేశం.

రక్తపిపాసులైన అశోకుడు వందల, వేలు ప్రాణాలు తీసిన రక్తభూమి. అక్కడ రుద్రుడు గజ్జెకట్టి పిశాచులతో వీర నర్తనం చేసినాడు. ఎగ్రిటి రక్తం కాలువలై ఏ ''తపతి''లో కలిసిందో! ఎన్నో బాధా తపిత హృదయాలను అది మోసిందో!

జగన్నాథుని రథ చక్రాలు — భువనానికే విప్లవ సంకేతాలు. ఏ శక్తీ ఆపలేదు ఆ చక్ర గమనాన్ని. వందలాది శిరస్సులు 'ఫట్' 'ఫట్' ఆ రథాల క్రింద నలికిపోయాయి. ఎన్నో

శరీరాలు ఫెళ్ళున ఆ చక్రాల క్రింద విరిగిపోయాయి.

అది దాహార్తిగొన్న భూమి. క్షుదార్తిగొన్న క్షేత్రం! అది కళంగ దేశం. దేశాధినేతల మీద పగబట్టిన భూమి "హంగ్రీలాండ్"

ఆ దేశంనుండే జనం బాలి ద్వీపం వరకూ వెళ్ళారు. మన సంస్కృతిని విస్తరింపచేశారు. భారతీయత అక్కడుందంటే దానికి కారణం ఈ కళింగీయులే!

ఇప్పుడు—

ఒక కాళహింది — గంజాం... ఆకలి చావులు కాళహంది... నీడలేక, కూడులేక వెనకపడ్డ, వెనక్కు నెట్టపడ్డ నడుస్తూన్న శవాలు.

అక్కడికి పి.ఎమ్. ప్రయాణం.

ఎవరూ అనుకోలేదు అప్పుడు!?

అందరూ అంటున్నారిప్పుడు!!

ఒరిస్సా వెళ్ళి తిరిగొచ్చిన పి.ఎమ్ బతికి బట్టకట్టలేదు.

ఆ "వయలెండ్" సీమలో "వయొలెండ్‌గానే" పోతున్నారు.

"నా శరీరంలో ఆఖరి రక్తపు బొట్టు వున్నంతవరకు ఈ దేశానికి నేను సేవ చేస్తూనే వుంటాను — " పి.ఎమ్ ఉపన్యాసంలో ఓ వాక్యం!

జరగబోయేది ముందే చెప్పే వాక్కులు.

ప్రొఫటిక్ టాక్... ...

దేశం పశ్చిమ సరిహద్దు రాష్ట్రంలో చెలరేగిన మారణ హోమపు సెగలు దేశమంతా వ్యాపించాయి.



## ఆరాధన!

ఆఫీసర్‌తో వినయంగా చెప్పాడు రామం "క్షమించండి సార్... నా ప్రేయసి గంటకోసారి నాకు ఫోన్ చేయకుండా వుండలేదు"

"జాబ్‌కి రిజైన్‌చేసి టెలిఫోన్ బూత్ పెట్టుకో. మీరిద్దరూ గంటల తరబడి మాట్లాడుకోవచ్చు..."

"...!?!"

—ఎ.ఉజ్వల (సికింద్రాబాద్)

శరత్ ఒరిస్సా వెళ్ళాడు — పి.ఎమ్‌తో నవంబరు ఒకటిన ఢిల్లీనుంచి రాజమండ్రికి రిజర్వేషన్! నవంబర్ రెండున వస్తానని వైజయంతికిచ్చిన మాట కొంచెం ఇటూ అటుగా నెరవేర్చబోతున్నాడు. ముఖ్యంగా ఆ వృద్ధునికిచ్చిన మాట. నవంబరు రెండు రాకపోయినట్ల యితే మూడున రాగలనని. టెలిగ్రాము కూడా ఇచ్చాడు.

అక్టోబర్ 31.

ఒరిస్సా నుంచి తిరిగొచ్చిన తమ బ్యాచ్‌కి ఆరోజు విశ్రాంతి... బ్రేక్‌ఫాస్ట్ చేసి పేపరు చూస్తున్నప్పుడే తెలిసింది—

దావానలంలాంటి ఆ వార్త!

కాలచక్రాన్ని చక్రపు ఇరుసు దగ్గర బలంగా అడ్డుపెట్టి నిలిపేసిన వార్త!!

కొన్ని లక్షల గుండెలను ఒక లిప్తకాలం ఆపేసిన ఆ వార్త!!!

కొన్ని పదుల గుండెల శబ్దాల్ని నిర్దాక్షిణ్యంగా ఆపేసిన ఆ వార్త!!!!

పి.ఎమ్‌ను ఆమె అంగరక్షకులే కాల్చారు.

P.M. WAS SHOT BY HER OWN SECURITY GUARDES.

**శరత్** శరీరంలో సిస్టమ్స్ అండ్ సబ్—సిస్టమ్స్ ఫ్రీజ్ అయిపోయాయి కొన్ని నిమిషాలపాటు.

సుశిక్షితుడైన ఆర్మీ ఆఫీసర్ ఎటువంటి షాక్‌నైనా తట్టుకోవాలి. బట్ దిస్ ఈజ్ మియర్ షాక్!!

ఆ సాయంత్రం వరకు యావద్భారతం కదిలించిన కదలిలాగా, ఉప్పెనలో అల్లకల్లోలమైన తీర ప్రాంతంలా, 'సెండ్ ఆఫ్ డూస్ హరికేన్ తర్వాతి బీభత్సపు దృశ్యంలాగా తయారయింది.

ప్రతీ అగ్ని చల్లారుతుంది!

ప్రతీ తుపాను ప్రశాంతమవుతుంది!

ప్రతీ వెల్లువ సమసిపోతుంది!!!

రోజులు గడిచేకొద్దీ జీవన వ్యవసాయం మరలా మొదలవుతుంది. కొత్త సమస్యలు! కొత్త ఉపాయాలు!! కొత్త దిశగా పయనాలు!!!

గ్రహణమొచ్చినా సూర్యోదయస్తమానాలు ఆగవు!

ఒక జీవి పోయినా జీవన కార్యక్రమం ఆగిపోదు!!

అది నిరంతరం సాగిపోతూ వుంటుంది.

జ్ఞాపకపు పొరలపై, రోజులనబడే ధూళి చేరుతూ వుంటుంది.

ఆప్తులు క్రమంగా జ్ఞాపకాలుగా మారుతారు.

ఆప్త వియోగం — భరించరాని దుఃఖం నుండి విషాద జ్ఞాపికగా మారిపోతుంది.

మంచు వెనక దృశ్యంలా స్పష్టాస్పష్టంగా మారుతుంది.

ఆ తరువాత నిరంతరమైన నిర్దయా తమస్సు

అంతే!

జనం మర్చిపోయారు!

అప్పుడు జరిగిన సంఘటనల ప్రభావం కొందరి జీవితాల్లో చెరగని ముద్ర వేసింది! శరత్ జీవితంలో కూడా!

శరత్! లెఫ్టినెంట్ నుండి కెప్టెన్ అయ్యాడు.

మధురమైనదీ, మరపురానిదీ అనుకున్న నవంబరు రెండు అసలు రానేలేదు... కళ్ళు తెరిచే సరికి అది అనంత విశ్వంలోకి జారిపోయింది.

శిథిలమైన నౌకలో నీరు, నీటి తాలూకు జీవజాలం యథేచ్ఛగా సంచరిస్తూ వుంటాయి.

నిండా మునిగిపోయిన నౌక తన అస్తిత్వాన్నే కోల్పోతుంది.

శరత్ తల్లి ఉత్తరం వ్రాసింది—

"నా తండ్రీ! నవంబరులో వస్తానని రాలేకపోయావు కదూ! కారణం నాకు తెలుసు. నిన్నక్కడ కాల సర్పం కాటులాంటి వార్త బాధిస్తూంటే రాయడమా వద్దా అనుకున్నాను. కాని ఇప్పుడు రాయలేకపోతే ఇక రాసే ఓపిక నాలో వుండదేమోరా! ఎండుటాకు చెట్టుకు వేలాడినట్టు ఇన్నాళ్ళూ వేలాడానురా!! ఇక ఆ ఆశా లేదు... ఎప్పుడో ఆ చెట్టు ఈ ఆకును వదిలేస్తుంది లేక — ఈ ఆకే రాలి పోతుందో — నీ కళ్యాణం చూసే యోగం నాకు లేదురా! చిన్నా...

మీ నాన్నని నా చిన్నప్పుడు పోగొట్టుకున్నాను—



## ఔషధం!

గ్రీకు పురాణ కథల ప్రకారం సర్పాన్ని రోగ నివారకంగా భావిస్తారు. గ్రీకు దేవతలు స్క్యులా పియస్ని ఔషధాల దేవతగా భావిస్తారు. ఆమెకు సర్పాలతో సంబంధం ఉంది. ఈమెకిద్దరు కుమార్తెలు హైజియా ఆరోగ్య దేవత, పనాసియా ఔషధ దేవతగా పూజింపబడేవారు. క్రీస్తుపూర్వం 1200 సంవత్సరాల క్రితం వీరి గూర్చి అనేక కథ[illegible]. సర్పాల ద్వారా వీరు రోగ చికిత్స చేసేవారట.

—[illegible] రాజ్యశ్రీ

''అన్నను నీ చిన్నప్పుడు పోగొట్టుకున్నాను... ఇప్పుడు నాకిష్టమైన వైజయంతి కోడలుగా కాకుండా పోగొట్టుకున్నాను... ఆరోజు నువ్వు రానందుకు వైజయంతి అన్న వెంకటయ్య రంకెలు వేశాడు. తల్లినీ తండ్రినీ తిట్టిపోశాడు... ''నే చెపితే విన్నారా'' అని ఎగిరాడు... ఏమైదో తర్వాత — ఏడుస్తూ వచ్చింది వైజయంతి ఓసారి.

పచ్చటి ఆమె బుగ్గలు కాటుకతో మలినమై, క్షీణ చంద్రుడి కళలను గుర్తు తెచ్చింది.

కొబ్బరాకుల వెనుక ఎర్రబడ్డ కృష్ణపక్ష చంద్రుడుడు హీనకళకు నేను కళవలపడ్డాను.

అప్పుడు చెప్పిందామె.

''వెంకటయ్య, జిన్నూరువారి సంబంధం ఖాయం చేసాడు. మళ్ళీ వారం పెళ్ళి — అని...''

ఇంటి బయటకు వచ్చి చూసిన నాకు నిజం బోధపడింది. కొబ్బరి మట్టలతో పందిళ్ళు — చామంతి పూల దండలు, బంతి పూల రాసులతో అలంకారపు హారాలు — లేత అరటి ఆకులపై పోసిన మల్లె మొగ్గల రాసులు. ఇంటికి రంగులు — గుమ్మాలకు ఓటికలు — గడపలకు పసుపులూ, రోళ్ళ దంపుళ్ళు — హాస్యాలు, నవ్వులు, కేరింతలు—

అందరూ కులాసాగానే వున్నట్టున్నారు — ఒక్కరు తప్ప — వీటన్నింటికి కారణమైన వైజయంతి తప్ప—

**ఈ ఉత్తరం అందేసరికి వైజయంతి పెళ్ళయిపోయి వుంటుంది.**

**ఈ ఊరి తీరం దాటి పోయేవుంటుంది.**

**నువ్వు బాధపడకురా బాబు — మిన్నాగు కాటులాంటి ఆ బాధను తట్టుకున్న నువ్వు ఇది తట్టుకోగలదవి అనుకుంటాను.**

**ఇట్లు**

**మీ అమ్మ—**

**ఉత్తరం చదివిన శరత్ తల తిరిగిపోయింది. అటువంటి సమయాల్లో ఏం చెయ్యాలో చుట్టూవున్న స్నేహితులకు తెలుసు.**

లెఫ్టైవెంటు శేషాద్రి దీవిలో అందె వేసిన చెయ్యి—

**అతనంటాడు—**

శేషాద్రి వలయంలో పడిపోయాడు శరత్.

* * *

కానీ ఎన్నో రోజులు ఆ DRINK AND BE MERRY క్యాంపులో వుండలేదు శరత్.

ఎక్కడో తన మీదే ఆశ పెట్టుకుని బతుకుతున్న తల్లి గుర్తుకొచ్చింది.



మరో కొత్త సమస్య.

తమకున్న భూమి, ఇల్లు తమకే కావాలంటున్నారుట బంధువులు.

ఆల్ రైట్

అప్పుడే మరో వర్తమానం.

న్యూ పిఎమ్ వాంట్స్ యూ.

శరత్ విన్నాడు. టీవీలో చూసాడు. స్ఫురద్రూపి, యువకుడు, మృదుభాషి కొత్త పిఎం.

ఈ సరళ స్వభావుడు ఈ మొసళ్ళ మధ్య, పెద్ద పులుల మధ్య, గుంటనక్కల మధ్య, మనగలడా?

''భగవాన్ అతన్ని కాపాడు'' అని ప్రార్థించాడు.

పిఎమ్ ఆఫీసులో ఫస్ట్ ఎన్‌కౌంటర్! ఫస్ట్ మీటింగ్.

''శరత్ నీ గురించి విన్నాను. నా పర్సనల్ సెక్యూరిటీ స్టాఫ్‌లో నువ్వు కంటిన్యూ అవుతావు...''

''థాంక్యూ''

''కెప్టెన్ మీదేవూరు''

''ఆంధ్ర'

''ఐనో. నేను హైదరాబాద్‌లో నెలల తరబడి వుండేవాడ్ని. నాకు ఆంధ్ర బాగా తెలుసు''

''గోదావరి జిల్లా''

''తణుకు దగ్గర'' పట్టాభి అని ఏవియేషన్లో...''

''ఏవియేషన్ గురించి నాకు అంతగా తెలియదు. మై బ్రదర్ వన్ పైలెట్ ఆఫీసర్.''

''ఏక్సిడెంట్'' ఆయన కళ్ళలో చీకటి కెరటం ముంచి వెళ్ళిపోయింది. బహుశా తమ్ముడి జ్ఞాపకాల నీడ మెరుపువేగంతో వచ్చి వెళ్ళి వుంటుంది.

''లేదుసార్ 1971 ఆపరేషన్స్‌లో''

అప్పటినుంచి ఆ పరిచయం చినుకు చినుకుగా సెలయేరులా, వాగులా నదిలా మారింది.

గోదావరిని చూడగానే ఉప్పొంగే శరత్ హృదయం ఇప్పుడు ఆ జ్ఞాపకాలే బాధాకరంగా వున్నాయి.

అయినా వెళ్ళాలి... తప్పదు.

అమ్మ ఇంకా అక్కడే వుంది.

కొత్త పిఎమ్ నిలదొక్కుకున్నాక శలవుమీద ఊరువెళ్ళాడు. అదే నిశ్శబ్దం. భయంకరమైన నిశ్శబ్దం. పూర్వపు కోలాహలంలేదు.

హాలాహలం మింగిన శివుడిలా అర్ధ నిమీలిత నేత్రాలతో ఆ ఊరు. హారతి కర్పూరంలా కరిగించుకుపోతున్న అమ్మ శరీరాన్ని చూసి శరత్ గుండె తరుక్కుపోయింది.

బరువెక్కిన గుండెతో వైజయంతి ఇంటివైపు నడిచాడు. తలుపులు మూసివున్నాయి.

వెంకటయ్య పాలకొల్లుకు మకాం మార్చాడట. వైజయంతీ అమ్మ నాన్న ఎక్కడున్నారో తెలియదు.

అలా నడుచుకుంటూ పడవల రేవు చేరుకున్నాడు.

గోచీలు పెట్టుకుని మత్స్యకారుల పిల్లలు నీటిలో ఈత కొడుతున్నారు.

ఓసారి శరత్‌ను విచిత్రంగా చూసి తమ ఆటలలో మునిగిపోయారు.

కొంతసేపు ఆడి ఆడి వాళ్ళు వెళ్ళిపోయారు.

నదిలో పోటు వేళ ప్రారంభమయింది. కెరటాల మీద తేలియాడుతున్న పడవలు తన్మయత్వంతో ఊగుతున్న భక్తుల్లా ఊగుతున్నాయి.

గోదావరి లంకల్లో పుచ్చపాదులలో కలుపు తీస్తున్నారు. కూలీలు ఏదో పాట పాడుకుంటూ.


ఇక వైజయంతి కనపడదా?

స్తబ్దుగా వున్న ఈ నది ఉరకలువేస్తూ మళ్ళీ పరుగుపెడుతుంది. శ్రావణమేఘాల దర్శనం కాగానే! కాని వైజయంతి? ఇప్పుడు వైజయంతి ఎలా వుంది?

ఇక అక్కడ ఎక్కువరోజులు వుండలేకపోయాడు.

వెళ్తుంటే అమ్మ అంది.

''మళ్ళీ ఎప్పుడొస్తావో ఏమో! ఈసారి ఈ లేఖ నీకిచ్చేస్తాను. వైజయంతి నాకిచ్చింది నీకిమ్మని. పెళ్ళయి వెళ్లిపోతూ అంది మళ్ళీ ఇవ్వవద్దని. ఇన్నాళ్ళయిపోయింది నా పరిస్థితి ఎలా వుంటుందో. ఇది తీసుకో బాబూ'' అని ఒక కాగితం శరత్‌కిచ్చింది.



మామూలు తెల్లటి కాగితం.
వైజయంతి దస్తూరి.
నది వడ్డున తన ప్రశ్న ఎవరైనా టెలిపతీలో **ఆమెకి తెలిపారా!** అది అదే టెలీపతి అమ్మకు చెప్పిందా వైజయంతి. కాగితం విప్పాడు శరత్.
సౌందర్యారాధన హృదయాన్ని పునీతం చేస్తుంది.
నైర్మల్యం దిశగా జీవవాన్ని సాగిస్తుంది.
శరత్‌కు అర్థంకాలేదు.
మిలిట్రీవాడు కదా!
ఒకరో ఇద్దరో రచయితలు మిలిట్రీలోను, పోలీసుల్లోనూ వున్నా కూడా!

* * *

పిఎమ్ః షిప్ క్యాప్టెన్ అల్లోలకల్లోలంగా రాజకీయ సముద్రంలో నైపుణ్యం కలిగిన నావికుడిలా ఓడ మునిగిపోకుండా నడుపుకుపోతున్నాడు.
ప్రజాస్వామ్య గడియారంలో ఒక మల్లు జరిగింది. మళ్ళీ ఎన్నికలు. మళ్లీ పదవుల పంపకాలు...
శరత్ ప్రభుత్వ పంజరం దాటి బయటకు రాలేదు. పిఎం మారాడు.
Men May Come Men May go but show shall go on!
అన్న విధంగా అన్నీ యధావిధిగా జరుగుతున్నాయి.
ఆ రోజు వార్త విని శరత్ తల్లడిల్లిపోయాడు. వెంటనే ఫోన్ చేసాడు.
''సర్ శరత్''
''చెప్పు ఐయామ్ః లీవింగ్'' ఎక్స్ పిఎం గొంతులో అర్జసీ.
''సర్ డోన్ట్ గోటూ ఒరిస్సా''
''వై'' ఆశ్చర్యంగా ఆయన.
''నో పిఎం ఆర్ ఎక్స్ పిఎమ్ఃకేం బేక్ ఫ్రం ఒరిస్సా టు లివ్ లాంగ్'' శరత్ బ్లర్ట్..అయ్యాడు.
కొన్ని క్షణాల నిశ్శబ్దం.
''టేక్ లీవ్ అండ్ కం విత్‌మీ''
శరత్ నిర్ఘాంతపోయాడు.
తను కోరినదేమిటి! జరిగినదేమిటి?
ఒరిస్సా వెళ్ళకుండా ఆపలేడా తను
సరే ముందు ఆయనతో వెళతాను. తాను వెళ్ళడం పొలిటికల్ తుఫాను కాదు కదా!
చూద్దాం ఏమవుతుందో ఏం. పొలిటికల్ వాళ్ళకు స్నేహితులు మట్టాలు వుండకూడదా ! వాళ్ల వాళ్ళతో కలిసి ప్రయాణం చెయ్యకూడదా! ఆర్మీ సర్వీస్ మేన్యుయల్‌లో ఈ

టాపిక్ వున్నట్లు లేదు.

శరత్ సెలవు తీసుకున్నాడు.

మొదట మజిలీ ఒరిస్సా, రెండో స్టాఫ్ వైజాగ్ ఆ తరువాత దక్షిణాదిన.

ఒరిస్సా యాత్ర పూర్తయింది.

రెండో మజిలీ వైజాగ్.

అక్కడే అందింది టెలిగ్రామ్ శరత్‌కు.

శరత్ మూవ్‌మెంట్స్ మానిటరీ చేస్తున్న ఆర్మీ వైర్‌లెస్ యూనిట్ వైజాగులో అందించింది ఆ టెలిగ్రామ్.

"మదర్ క్రిటికల్ గో దేర్!"

టెలిగ్రామ్ చూపించాడు ఆయనకు.


"ఆప్ మాతాజీకో దేక్ కే ఆవ్! చలో హమ్ ఢిల్లీ మే మిల్తే హై. దేఖో కుచ్ నై హోగా ధీరజ్ రఖో" ఏ పత్రికలకు మిడియాకు ఎక్కని ఆ మాటలు శరత్ విన్న ఆఖరి మాటలు.,

వైజాగ్ నుంచి బస్సులో బయలుదేరి తెల్లవారుజామున ఇంటికి చేరుకున్నాడు.

తల్లి అచేతనంగా నేలమీద. శరీరమంతా కప్పుతూ తెల్లటి వస్త్రం. చుట్టూ ఊరి జనం.

"చూసి చూసి ఆ కళ్ళు వాలిపోయాయి బాబూ"

"అమ్మా" అని రోదిస్తూ శరత్ ఆమె మీద వాలిపోయాడు. కాంతి విహీనమైన ఆమె కళ్లు క్షణకాలం తళుక్కుమన్నాయి. పుత్రకర స్పర్శతో అది భ్రమ.



నిరీహామీ మృత శరీరం ఆత్మ సంతుష్టి దాని ద్వారా అవ్యక్తం!
''నారాయణ నారాయణ ఘోరం ఘాతుకం ఎంత దౌష్ట్యం'?
ఆ కుగ్రామంలో ప్రతి పల్లీయుని నోట అదే మాట.
శరత్‌లో ఆశ్చర్యం! ఇంత ఆదరణీయురాలా అమ్మ వీళ్ళందరికీ
మరి దౌష్ట్యం ఏముంది దీంట్లో!
కర్మకాండల్లో ఎవరో ఎవరితోనో అంటున్నారు.
పాపం బాంబుకు బలయిపోయాడు!
శరత్‌కు అప్పుడే తెలిసింది.
అప్పుడు పెళ్ళున పెల్లుబికింది. ఉప్పెనలా వరదలా దిక్కులు ప్రతిధ్వనించాయి శరత్ కంఠధ్వనిలో.
''అమ్మ'' అన్న పదం తిరిగి ప్రతిధ్వనించింది ''అన్నా'' అని.
కాలిపోయిన కట్టెలను అక్కడే వదిలేసి అందరూ వెళ్ళిపోయారు.
మండించే ఎండలు గ్రీష్మ రుతువది. ఎక్కడా సూర్యుడి జాడ లేదు. వేధించే వేడిలేదు. తాను అగ్నికి బలై తన సహజమైన చల్లని స్నేహాన్ని వాతావరణానికి వదిలిపోయాడు. అందుకే ఆ రోజు చల్లగా వుంది. లోకమే విషాదంలో వున్నట్లు నల్లటి మబ్బులు ఆకాశంలో.
కొన్నిచోట్ల వర్షాలు ప్రకృతి రోదనకు కాలభేదం లేదు...
ఆది మే 21...

* * *

పదిన్నర గంటలు!
డార్జిలింగ్‌లో ''ది హిమాలియన్ మౌంటెనేరింగ్ ఇన్‌స్టిట్యూట్'' ఆఫీసు.
శరత్ మనసు బరువుగా వుంది. మే 21 వెళ్ళిపోయి సంవత్సరం దాటింది.
ఈ సంవత్సరంలో ఎన్నెన్నో సంఘటనలు.
మరొక్కసారి నిరూపించబడింది అతి బలీయమైన శక్తి ఈ పంచ భూతాల్లో ఏదో! గాలీ, నీరూ, ఆకాశం, అగ్ని, భూమి ఈ అయిదు కాదు. ఆరో శక్తి ప్రచండశక్తి అదే కాలం.
ఈ సంవత్సర కాలంలో ఆయన్నీ మరచిపోయింది కాలం. శరత్ జ్ఞాపకాల పుటలలో 'అమ్మ', 'అన్న'ల పేజీ రంగు మారుతూ వుండగా ఈ ఉపద్రవం.

''OPERATION SEALED BOTTLE''

అప్పుడప్పుడు కలుక్కుమని గుండెల్లో తన్నుకు వస్తూ వుంటాయి. వైజయంతి జ్ఞాపకాలు. రామలింగేశ్వర్ భార్యగా ఆమె సుఖంగా వుందా? ఆమెకు తను గుర్తున్నాడా? ఉండకూడదు. ఉండకూడదు. అలా వుంటే ఆమెకు శాంతి వుండదు.
''సాబ్ రాము కింకర్‌పాండే పిలుస్తున్నారు''
ఒక్క నిముషపు ఆలోచనతో నూట ఏభై పేజీల మేటరు తయారవుతుందట.

తన నాలుగేళ్ళ జ్ఞాపకాలు, ఇంకా ఆపైన ఎన్ని వందల పేజీలవుతాయో!

శరత్ వర్తమానంలోకి వచ్చి అటెన్షన్‌లో నిలబడి డ్రస్ సరి చేసుకుని తలుపుమీద కొట్టి లోపల ప్రవేశించాడు.

''కమిన్'' వెటకారంగా ఆహ్వానం.

''సర్ ఐయామ్ శరత్''

''ఏం కావాలి''

శరత్ చూసాడు ఆయనవైపు. హాస్టల్ కేర్ టేకర్ చెప్పింది నిజమే.

ఉదయాన్నే ఇన్‌స్టిట్యూట్ గేటు ముందు తచ్చాడుతూ కనబడ్డ ముసలాయన,. దట్ క్రూకెడ్ ఓల్డ్ మేన్.

''మీ ఇన్‌స్టిట్యూట్‌లో మౌంటెనీరింగ్‌లో శిక్షణ పొందాలని వచ్చాను''

''నువ్వు ఆంధ్రావా?''

''ఎస్ సర్ ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ ఇట్!''

''ఎందుకు ప్రౌడు? ఏం మీవాడి ఒక్కడి పేరు పైకొచ్చిందా? హైదరాబాద్‌లో రవీంద్రభారతి అని పేరెట్టుకుని ఒక కళాభవనం కట్టించారు. విశ్వకవి రవీంద్రుడి పేరు మీద మీ టంగుటూరో, విశ్వనాథో, పొట్టి శ్రీరాములో అన్న పేరు మీద కలకత్తాలో ఒక గల్లీ పేరయినా వుందా? ఎందుకు నాయనా ప్రౌడు''

శరత్ తమాయించుకున్నాడు.

ఆ ముసలాయన చెప్పుకుపోతున్నాడు.

''మీకేం వుందనయ్యా. మీరు ఏడుకోట్లమందా? కొన్ని పెద్ద దేశాలైన జర్మనీ, ఫ్రాన్స్,

## సీతాకోక చిలుక



రంగురంగుల అందమైన సీతాకోకచిలుకలు ఎంత పెద్దవిగా వుంటాయంటే అవి రెక్కలు విప్పితే 300 మిల్లీమీటర్లు వుంటాయి. 'బర్డ్ వింగ్' అనే సీతాకోక చిలుకల్ని 1884లో హిరోకెర్లి అనే కీటకాల సేకరణకర్త సంపాదించాడు. వీటిని క్వీన్ విక్టోరియాస్ బర్డ్ వింగ్ అంటారు. ఇది ఇప్పటికీ లండన్ . బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరిచి వుంది.

—అమ్మయ్యతుని రాజ్యశ్రీ

ఖులీ, మీకన్నా చిన్నవి. ఏం మీవాళ్ళ ఒక్కళ్ళ పేరు ఆంధ్రా సరిహద్దు దాటి బైట వినపడదే. మీకు మీరే మెచ్చేసుకుంటారు. ఆ మధ్య హైదరాబాద్ వెళ్లాన్లే. అక్కడ విన్నాను మీ వూకదంపుడు స్వకుచ మర్దనం ఛీ ఛీ''

శరత్ చిరాగ్గా అన్నాడు.

''సర్! మీకు ఆంధ్రాసంటే ఎందుకో కోపం. బహుశా మీ ఆవిడ ఆంధ్రా అనుకుంటా''

ముసలాయన చిర్రెత్తిపోయి అన్నాడు.

''నాకింకా పెళ్ళికాలేదు. అయినా ఆంధ్రా దాన్ని''

''లుక్ మిష్టర్ మా జాతికేదో శాపం వుంది. విశ్వామిత్రుడి శాపం. వదిలెయ్యి. ఆంధ్రాదాన్ని అనకు. మావాళ్ళకు తెలిస్తే స్పెషల్ బస్సుల్లో వచ్చి నిన్నూ నీ ఇన్‌స్టిట్యూట్‌ని నేలమట్టం చేయగలరు''

''ఒకే చెప్పు ఏం కావాలో''

''ఐ వాంట్ టు బి ఎ మౌంటెనీర్. మే నెలలో ''ఎస్పెల్ట్ కాంచనజంగ''లో నేనుండాలి.

''ఇంపాజిబుల్ నీకింకా అన్నప్రాసన కాలేదు. వవకాయ పిండివంటలలో భోజనం చేస్తావా? అదీ టు మంత్స్‌లో కాంచనగంగ అని ఎవరు చెప్పారు ఇటీజ్ ఎవరెస్ట్''

''ఐ విల్ మేక్ ఇట్ పాజిబుల్ ఛాలెంజ్ చేస్తే మా ఆంధ్రాస్ ఎవర్నయినా తలదన్నగలరు, కాంచన గంగయినా సరే ఎవరెస్టయినా సరే''

''అయితే ఛాలెంజ్. నీకు థియరీయే రెండునెలలు పడుతుంది''

''ఛాలెంజ్ టు డేస్ ఆర్ ఎనఫ్'' రాంకింకర్ పాండే ఒక కాగితం మీద ఎడ్మిషన్ ఆర్డర్స్ రాసి ఆఫీసుకు పంపాడు.

''ఓయ్ ఆంధ్రా విన్నందరూ మద్రాసీ అంటుంటే పడి వుంటున్నావు కదా. ఇప్పుడు కొత్తగా వచ్చిందా ఈ పౌరుషం'' ఉడికిస్తూ అన్నాడు రాంకింకర్.

''బ్రహ్మచారి శత మర్కటః వృద్ధ బ్రహ్మచారీ సహస్ర మర్కటంః'' శరత్ పైకే అనేసాడు లోపల అనబోయి

రాంకింకర్ ఇలా రాసుకున్నాడు తన ఫైలులో శరత్ బైటకి వచ్చిన తరువాత.

''వేడి చేసిన కత్తి వెన్న కట్ చేసినట్లు ఈ మౌంటెనీరింగ్‌ని ఈ యువకుడు కట్ చేస్తాడు''

* * *

శరత్ మౌంటెనీరింగ్ మాన్యుయల్స్ తత్సంబంధమైన లిటరేచర్ లైబ్రరీలో కూర్చుని చదివేసాడు. మనిషి జీవనానికి కావలసిన నీరూ, గాలీ, ఆహారం. ఇవి మైదానాలలో విరివిగా దొరుకుతాయి. చాయిస్ కూడా వుంటుంది. ఎత్తయిన శీతల శిఖరాలపై ఒక్కొక్క అవసరం

ఒక్కో రకంగా వుంటుంది.

స్లీపింగ్ బ్యాగ్స్, ఆక్సిజన్ బాటిల్స్, కమ్యూనికేషన్స్ ,డీ హైడ్రేటెడ్స్ ఫుడ్స్, షెల్టర్ల గురించి ఒక్క రోజులో థియరీ పూర్తయింది.

శరత్ ఇదివరకు చదివినవే థర్డ్ పోల్ అని పిలువబడే సియాచిన్ గ్లేసియర్‌కి చీటా హెలికాప్టర్లలో కొన్నిసార్లు వెళ్లాడు.

అప్పుడనిపించింది శరత్‌కు. మౌంటెనీరింగ్‌లో సర్వైవల్‌కే ఎక్కువ ఖర్చు, శ్రమా అని. మౌంటెనీరింగ్‌లో డెబ్బయిఅయిదు శాతం మిసిలేనియస్, అసలు ఇరవై అయిదు శాతమే మౌంటెనీరింగ్. రెండోరోజు తను ఇదివరకు చదవని విషయాలు లైబ్రరీలో పుస్తకాల ద్వారా చదివాడు.

నాలుగురోజుల తరువాత రాంకింకర్ శరత్‌ను తన గదికి పిలిచాడు.

''ఎస్ ఆంధ్రా పెద్ద పెద్ద పుస్తకాలు చదవడం పూర్తయిందా బుర్రకేమయినా ఎక్కిందా'' అడిగాడు.

''కంప్లీటయింది . యుకెన్ ఎగ్జామిన్ మి''

''ఆల్‌రైట్ నువ్వు నన్నెందుకు మిస్‌లీడ్ చేసావు''


''ఏం మిస్‌లీడ్ చేసాను''

''నువ్వు సియాచిన్ గ్లాసియర్‌కి వెళ్లావుట''

''అవును''

''అది మౌంటెనీరింగ్ కాదా''

''నేను హెలికాప్టర్‌లో వెళ్లాను. కాలు పెట్టింది ఆర్మీ కాంప్‌లోనే''



"సో యూ నో ఆల్ ది ప్రికాషన్స్"

"అది అప్పుడే తెలిసింది. నాకివన్నీ ముందే తెలుసని"

"ఎస్ ఆంధ్రా మావాళ్ళు రాథాంగ్ ట్రయల్ వేస్తున్నారు. రాథాంగ్ పేక్‌మీదకు యుకెన్ జాయిన్ ఇఫ్ యూ వాంట్స్"

అప్పుడే రాంకింకర్ టేబుల్‌మీద ఫోనుమోగింది.

"ఎస్ రాంకింకర్ హియర్"

......

......

"సర్ ఐ విల్. ఐ విల్ సెండ్ హిం బ్యాక్"

"సారీ శరత్ యు ఆర్ గోయింగ్ బ్యాక్. ఆర్డర్స్ ఫ్రం కల్నల్ బెహెల్" రాంకింకర్ అన్నాడు.

"సర్.. బట్ దిసీస్ యూనో దిసీస్ ఇపార్టెంటు..."

"ఓ సిల్లీ ఫెలో నిన్ను పంపేయమన్నాడు. బట్ దిస్ దట్ అంటూ ప్రాణం తీస్తావ్. యూ గో అండ్ మీట్ కల్నల్ బెహెల్ దట్సాల్"

రాంకింకర్ గట్టిగా అరిచి ఒక గ్లాసెడు మంచి నీళ్లు త్రాగాడు.

"సిల్లీ ఫెలో నువ్వు. నీ ముఖం మండా ఇప్పుడు నే వెళ్ళకపోతే ఆ సీల్డ్ బాటిల్‌ని ఎవరికీ తెలియకుండా వెతికి పట్టుకుని దాన్ని కిందకు తీసుకురాకపోతే హండ్రెడ్స్ విల్ డై. మిలియన్స్ విల్ బికం సిక్"

శరత్ బ్లర్ట్ చెయ్యబోయి ఆగిపోయాడు. ఆపరేషన్ సీల్డ్ బాటిల్ ఇద్దరి మధ్య రహస్యం. అంతే దట్ షుడ్ రిమెయిన్ సో.

అలవాటు ప్రకారం శరత్ సెల్యూట్ చేసి ఆరోజే ఢిల్లీ బయలుదేరాడు.

మర్నాడే కల్నల్ బెహెల్ ఆఫీసులో మీటింగ్. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు;

తలుపు తెరువగానే కనిపించిన మెసేజ్ అది.

హరిసింగ్ లేదు కాబట్టి ఇల్లంతా చీదరగా వుంది. శేషాద్రి ఇంటి నుంచి అతని పర్సనల్ ఆర్డర్లీ పిలిపించుకున్నాడు. శేషాద్రి అడిగాడు.

"సీ రూల్ ఆఫ్ లైఫ్ ఏమైనా మారిందా. మారితే చెప్పు రెక్కలు కట్టుకు వాల్తా. తెల్లవారేదాకా చక్కగా తాగొచ్చు"

"లేదు శేషాద్రీ నా రూలు ఇక మారదు"

"ఏదో మౌంటెనీరింగ్‌లో శిక్షణ కోసం డార్జిలింగ్ వెళ్లావుట"

"ఏదో సరదా"

"ఎందుకొచ్చేసావ్"

"కల్నల్ బెహెల్ తిరిగి పిలిపించాడు"



''సరే నీ రూటు మార్చుకో. దెబ్బ తినేస్తావ్! సాటి ఆఫీసరివని చెబుతున్నా''

''ఏం రూటు మార్చుకోవాలి?''

రెండు క్షణాలు మౌనం. ఆ రెండు క్షణాలు ఏ టైమ్ స్పాన్‌లోను కొలవలేనంత దీర్ఘంగా అనిపించాయి.

శేషాద్రికి ఎందుకంత కుతూహలం.

Operation Sealed Bottle గురించి ఇతనికి తెలుసా? ఇతనికి తెలుసని బెహల్‌కి తెలుసా?

* * *

ఒక గంట తరువాత బెహల్ రూంలో మీటింగ్ మొదలయింది. బెహల్ చాలా రౌద్రంగా వున్నాడు.

"మిస్టర్ శరత్"

ఆ పిలుపుకు వులిక్కిపడ్డాడు. ఆర్మీ ఆఫీసర్ని "మిస్టర్" అని సంబోధిస్తే అది తిట్టుతో సమానం.

"ఎస్‌సర్" అన్నాడు తమాయించుకుని శరత్.

టీ తీసుకుని బేరర్ వచ్చాడు. ఓ ప్రక్కగా నిలబడి టీ కప్పులో పోసి కలుపుతున్నాడు. తనకెంత డికాక్షన్ కావాలి. ఎంత పంచదార, ఎన్ని పాలు అన్నవి బేరర్‌కి తెలుసు.

"నువ్వు చేసిన వెధవ పనేమిటి" కోపంగా అన్నాడు బెహల్.

"ఏం చేసాను సర్"

"రాంకింకర్ని అవమానించావా? నువ్వు పరదా పదుతుంటే సరే అని వప్పుకున్నాను"

"అతనే దురుసుగా ప్రవర్తించాడు."

"ఏమిటి దురుసు"

"ఆంధ్రాని, ఆంధ్రాస్‌వి చులకనగా మాట్లాడాడు"

"గౌరవం ఇవ్వడానికి నువ్వేమయినా బెంగాలీవా, పంజాబీవా? ఎవరున్నారు మీకు"

"సర్ చాలు ఇందుకేనా నన్ను పిలిచింది"

"ఏం పౌరుషం తల మీంచి పోయిందా. వరి అన్నం తినే సోమరిపోతులు. న్యూట్రిషన్ ఫుడ్ తినలేక గొడ్డుకారం తింటూ ఏదో పికల్, అని అంబాడీకే బాజీ (గోంగూర) అని ఇలా పేర్లు పెట్టుకుని ఆత్మవంచన చేసుకుంటూ"

"ఎనఫ్ సర్" శరత్ గొంతు మేఘంలా వురిమింది.

"ఏమిటిసార్ ఆ బెంగాలీకి వున్నది. కటిక దరిద్రం చూడాలంటే కలకత్తా వెళ్లండి. డబ్బు కోసం తమ ఆడవాళ్ల మానాన్ని తాకట్టు పెట్టే మీ పంజాబీలను సర్ వాచే నాగించవద్దు"

"యూ బ్లడీ శరత్ యువర్ సీట్ రంజ్ కాన్సిల్డ్"

"మీరు ఆ ఇన్‌స్టిట్యూట్‌కి మెంబర్ సెక్రటరీ కారు"

"షటప్. ఫ్రం టుడే యూ ఆర్ మియర్ కెప్టెన్ ప్రశత్ దట్సాల్. నో స్పెషల్ ట్రీట్‌మెంట్ టు యు. యూ మేబీ సెక్యూరిటీ మేన్ ఆ పిఎమ్"

"టు డ్యూస్ పర్ ఎడియో" ష్టిఫ్‌గా సెల్యూట్‌చేసి బయటకువచ్చాడు శరత్.

"సాబ్ టీ తాగండి" బేరర్ వెనక్కు పిలిచాడు.

"ఆ బుల్‌డాగ్‌కు ఇవ్వు రెండు టీలు"

వాడికి మొత్తం వినబడేట్టు అని ఆఫీసు కాంపౌండ్‌లో నుంచి బయటపడ్డాడు శరత్.

* * *

కారులో ఢిల్లీ అంతా తిరిగాడు. కృషీభవన్, సెంట్రల్ సెక్రటేరియట్, ఆకాశవాణి, గోల్‌హౌస్, గోల్ మార్కెట్, ఆర్యసమాజ్ రోడ్, కరోల్‌బాగ్, బుద్ధపౌర్ణమి పార్క్, మళ్ళీ తిరిగి సూపర్ మార్కెట్, కన్నాట్ సర్కస్"

రాత్రి ఏడుగంటలవుతూ ఉంది. ఆఫీసు ట్రాఫిక్ రోడ్లమీద తగ్గుతూ వుంది.

ఎంటర్‌టెయిన్‌మెంట్ గ్రూప్స్ రద్దీ పెరుగుతూ వుంది.

ఈటింగ్ హౌసెస్, ఫాస్ట్‌ఫుడ్స్ జాయింట్స్, క్యాషన్‌కారీ, చికెన్‌షాప్స్ విపరీతంగా రద్దీగా వున్నాయి.

"నరూలాస్" పార్కింగ్ లాట్‌లో కారు పార్కుచేసి దిగాడు శరత్


కౌంటర్లో రద్దీగా వుంది. రెస్టారెంట్‌లోకి వెళ్లాడు. రెస్టారెంట్‌లో టారీఫ్ ఎక్కువ. సెల్ఫ్ సర్వీస్ కౌంటర్లో తక్కువ.

బేరర్‌వచ్చి మెనూ కార్డిచ్చాడు.

"ఇవన్నీ వుండవి వేడిగా ఏమున్నాయి" విసుగ్గా అన్నాడు శరత్.

రెస్టారెంట్‌లో జనం ఎక్కువగా లేరు.

"వేడిగా చాలా వున్నాయి ఏం కావాలి"



## దాంపత్యం

శృంగారం సీన్లోవున్న యిద్దరు ముసలివాళ్ళని చూపిస్తూ రమేష్ హరీష్‌తో అన్నాడు "అన్యోన్య దాంపత్యమంటే అలా వుండాలోయ్..."

"నీ మొహం వాళ్ళకింకా పెళ్ళికాలేదు. గత నలభై ఏళ్ళుగా వాళ్ళు ప్రేమించుకుంటూనే వున్నారు."

"...!?!"

—ఎ.ఉజ్వల (సికింద్రాబాద్)

''నీ ఇష్టం. వేజ్ నాన్‌వెజ్ హాట్‌గా వుండాలి'' అలసటగా కళ్ళుమూసుకుని అన్నాడు.

పావుగంట గడిచింది .

ఆ బేరర్ తిరిగిరాలేదు.

రెస్టారెంట్‌లో మిగిలిన జనం వెళ్లిపోయారు;

ఢిల్లీలో ఎనిమిది లోపలే దుకాణాలు మూసేస్తారు. నైట్‌క్లబ్‌లు, ఇలాంటి ఈటరీస్ తప్ప.

బేరర్ తిరిగి వచ్చాడు.

''సాబ్ మీరు ఆర్మీనా''

శరత్‌కు మండింది.

''తెచ్చావా నేనడిగింది''

''సాబ్ మీరు ఆర్మీ అయితే మేనేజర్ లోపలకు రమ్మన్నాడు. ఏదో స్పెషల్ ట్రీట్‌మెంట్‌ట''

శరత్ లేచాడు.

కిచెన్ వైపు వెడుతుంటే ఏదో అనుమానం.

ఆర్మీకి స్పెషల్ కన్సెషన్స్ ఇస్తే అది కౌంటర్లోనే ఇస్తారు. కిచెన్‌లో ఇవ్వరు.

శరీరంలో ఎలర్ట్ మెకానిజం పని చేస్తోంది.

అలసట ఒక్కసారి తగ్గిపోయింది.

''కం వాట్ మే'' అన్న స్థితిలో వున్నాడు.

కిచెన్ డోరు దగ్గర నిలబడి సింహనాదం చేసాడు శరత్.

''స్పెషల్ ట్రీట్‌మెంట్ కహా?''

అతననుకున్నట్లే జరిగింది.

నలుగురు ధృడకాయులు చేతిలో మారణాయుధాలతో. ఏంటీ సోషల్ ఎలిమెంట్స్ ట్రెస్‌ని చూసి గుర్తుపట్టలేం. రౌడీషీటర్స్ అని వాళ్ళ ముఖాలే చెబుతున్నాయి.

అమిత వేగంతో ఇద్దరు మీదకు వచ్చారు.

నలభై అయిదు డిగ్రీల కోణంలో చటుక్కున తిరిగి అరచేతిని వుక్కులా చేసి ఇద్దరికి చెరోకటి ఇచ్చాడు శరత్.

వాళ్ళిద్దరూ రెస్టారెంట్ ఫ్లోరుమీద పడ్డారు.

పరుగున వెళ్ళి మిలిట్రీ బూటుతో డొక్క చీరుకుపోయేటట్లు ఒక షాట్ ఇచ్చాడు.

నిముషాల తరబడి యుద్ధం సినిమాల్లో జరుగుతుంది. నిజ జీవితంలో రెండు మూడు దెబ్బలతో ముగిసిపోతుంది.

ఆ మిగిలిన ఇద్దరు బెదిరిపోయినట్టున్నారు.

"అమీ జాబీ" మేం పోతున్నాం" అంటూ బిక్కుబిక్కుమంటూ బయటకు వచ్చారు.

వాళ్ల ముఖాలమీద బలంగా బుల్లెట్‌లాటి షాట్‌లు ఇచ్చి అన్నాడు శరత్.

"కిరాయి కుక్కల్లారా చెప్పండి మిమ్మల్ని నా మీదకు పంపిన బెహల్‌కు గోటూ హెల్" అని.

* * *

మర్నాడు పదిన్నరకు బెహల్ ఆఫీసుకు వెళ్లాడు శరత్.

తెల్ల పాంటు, తెల్ల చొక్కా, తెల్ల టై

విసురుగా తలుపు తోసుకుని లోపలకు వెళ్లాడు.

"మిస్టర్ బెహల్ ది ఓల్డ్ క్రూకెడెస్ట్ మేన్! నా మీదకు నలుగురు వస్తాదుల్ని పంపావుకదా. చెప్పారా నా గోంగూర దెబ్బ ఎలా వుందో... ఇప్పుడు నేను సెలవులో వున్నా. డ్యూటీలో లేను. యూనిఫారంలో లేను. సో ఐయామ్ గోయింగ్ టు డార్జిలింగ్. నా హాబీ మౌంటెనీరింగ్ ఈవారం రాధాంగ్ పీక్ ట్రయల్స్‌లో నేనూ వున్నా. సో లాంగ్" అని విసురుగా బయటకు వచ్చేసాడు.

ఆర్మీ ఆఫీసులో ఇలా మాట్లాడిన మొదటివాడు శరత్.

నిజానికి బెహల్‌కు ఆ రౌడీల సంగతి తెలియదు. వాళ్ళిద్దరికే తెలుసు. ఒక్క విషయం.

తమ వింత ప్రవర్తనకు కారణాలు!

బెహల్ లోలోపల నవ్వుకోవడం ఎవరూ చూడలేదు.

## అనాకారి!



అందానికి అందం నీవేనని వీరాభిమానులచే నీరాజనాలం దుకుంటున్న పాప్ సంగీత సామ్రాజ్య చక్రవర్తి మైకేల్ జాక్సన్ నిజానికి ఓ అనాకారి అట!

లెక్కలేనన్ని ప్లాస్టిక్ సర్జరీ ఆపరేషన్స్ కారణంగా గాట్లు, ముడతలతో, సొట్టబోయిన ముక్కుతో వికృతంగా ఉన్న జాక్సన్‌ని అతి దగ్గర్నుండి ఫోటో తీసి, అతని అసలు రూపాన్ని ప్రపంచానికి తెలియజెప్పి, సంచలనానికి కారకుడయిన మహానుభావుడు – డైలీ మిర్రర్ అనే బ్రిడిష్ దినపత్రిక ఫోటోగ్రాఫర్ కెన్ లెన్నాక్స్.

—యం.రాజశ్రీ (హైదరాబాద్)

''సారీ సార్ తండ్రిలాంటి మిమ్మల్ని ఇలా అవమానించాల్సి వచ్చినందుకు బాధగా ఉంది. గొంగళి పురుగులు పొదుముపట్టినట్టు ప్రైవెట్ ఇక్కడా వుందని మన అనుమానం రుజువైంది సార్. వాళ్ళకి రాంగ్ సిగ్నల్స్ పంపడమే మన ఈ ఎపిసోడ్ ఉద్దేశ్యం. జై భారతమాతాకి''

* * *

సముద్రంలో ముక్కు పడేసి తీసుకురమ్మందిట ఓ ఇల్లాలు ఇతిహాస కాలంలో.

ఆ ఇల్లాలు భర్త మహా పరాక్రమవంతుడు.

ముక్కుపుడక వెతకడంలో పరాక్రమం ఏమీ పనికిరాదు. ఆయన సహజంగావే తెలివైనవాడు కాబట్టి జలచరాల రాజ నైటి తిమింగలంగారిని పిలిచి అన్నాడు.

''సముద్రమంతా పసుపుపాడితో నింపేద్దామనుకుంటున్నాను'' అన్నాడు.

తిమింగలం రాజు కలవరపడ్డాడు.

''అంత పని చెయ్యవద్దు మహాప్రభో— పసుపు మాకు విషతుల్యమని తెలియదా!''

''సరే! మహారాణిగారి వజ్రపు ముక్కుపుడక సముద్రంలో జారిపోయింది. దాన్ని తీసుకురా— పసుపు సంగతి ఆలోచిస్తా'' అన్నాడు మహారాజుగారు టక్కరిగా

తిమింగలం తన పరివారాన్నంతటినీ ఉపయోగించి గంటల్లోపలే రాణిగారి ముక్కు పుడక సంపాదించి పసుపు పొడి విష ప్రయోగం నుండి తప్పించింది తననూ తన పరివారాన్ని.

ఇది కథ...

మహాసముద్రమంత వైశాల్యం కలిగిన ఈ హిమాలయాల్లో భారత్ శత్రువులు ఒక అడుగు ఘన పరిణామంగల అతి ప్రమాదకరమైన బాటిలు ఎక్కడ పెట్టారు? పెడితే ఎలా పెట్టారు? వేల మీద వదిలివేసారా? అది మంచులో కూరుకుపోయిందా? మంచు నీరుగా మారినపుడు దానితోపాటు అది జారిపోయిందా?

అలా గాలికి వదిలేస్తే అవసరం వచ్చినప్పుడు వెతుక్కోవడం వాళ్ళకే కష్టం కదా?

శరత్, తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

'రాంథాంగ్' శిఖరం ఎక్కి మరలా దిగిరావడం జరిగిపోయింది.

రాంథాంగ్ శిఖరం 17000 అడుగులుపైనే వుంటుంది. కాంచన జంగ లేదా ఎవరెస్టు (రాంకింకర్ ఎవరెస్టు అంటున్నాడు) ఎక్కడానికి ఈ శిఖరారోహణ చాలా ఉపయోగపడుతుంది.

స్లీపింగ్ బ్యాగ్స్, నైలాన్ క్లాత్ వెదర్ ప్రూఫ్ సూడ్స్, టెంప్స్, కేప్స్, గ్లౌజ్, రైన్‌డేర్ లెదర్ బూడ్స్, అల్యూమినియం నిచ్చెనలు, మంచు గొడ్డళ్ళు, పిక్ ఏక్స్‌లు, ఆక్సిజన్ సిలిండర్స్ ఆక్సిజన్ డెలివరీ సిస్టమ్స్, ప్లూట్ జ్యాసెస్, డ్రైడ్ ఫ్రూడ్స్, డీహైడ్రేటెడ్ ఫుడ్స్ వీటి ఉపయోగాలు వుపయోగించే విధానం బాగా తెలిసాయి.

ముఖ్యంగా ఆక్సిజన్ వాడకం ఎంత శ్రమకి ఎంత ఆక్సిజన్ అన్నది చాలా

కొలిక్యులేటెడ్‌గా వాడుకోవడం నేర్పింది. ఈ ట్రయల్ రన్ ఎవరెస్ట్ శిఖరారోహణానికి తేదీ దగ్గరవుతోంది. ఏప్రిల్ ఆఖరి వారం.

నల్లటి, బాధాకరమైన విషంతో నిండిన తేలు కొండెల్లా ఎన్నో ప్రశ్నలు!

ఎవరెస్టు శిఖరానికి వెళ్ళేదారిలో ఈ డెడ్లీ బాటిల్ దొరుకుతుందా?

వైల్డ్ గెస్!

ఒక వేళ దొరక్కపోతే—

శరత్ ఇంట్యూషన్ చెబుతోంది— దొరుకుతుందని జాగ్రత్తగా చూస్తే!

ఈ స్పైల ప్రవర్తన ఇంచుమించు ప్రిడక్టబుల్! ఎవరికీ అనుమానం రాకుండా ఏ మౌంటెనీరింగ్ గ్రూపుతోనే వచ్చి ముఖ్యమైన వాటర్ వే దగ్గర దాని నిక్షిప్తం చేసి వెళ్ళి వుంటారు. మరి ఎవరైనా దాన్ని పర్యవేక్షిస్తూ వుంటారా? వుండాలి. యాజ్ పర్ లాజిక్..


కాబట్టే బాగా నలిగిన ఈ ఎవరెస్టు రూటులోనే ఇది వుండాలి.

శరత్ తనతోపాటే టూవే వైర్‌లెస్ సెట్ మినియేచర్ సైజులో వున్నది తీసుకువెదుతున్నాడు. కోడ్‌లో ఇక్కడ జరుగుతున్నది బెహెల్‌కి చెప్పడానికి.

తాము క్రియేట్ చేసిన సీన్ ఫేల్ అని తెలియగానే శత్రువు ఎలెర్ట్ అవుతాడు. అప్పుడు తన పని కష్టం అవుతుంది. అంత వరకు తననెవరు పట్టించుకోరు.

మౌంటెనీరింగ్ గ్రూపులో శరత్ కాక ఇంకా ఏడుమంది వున్నారు. సామాన్లు మోయడానికి ముగ్గురు షెర్పాలు.

ఎవరెస్టు శిఖరానికి వెళ్ళే సామాన్యమైన రూటు గోరఖ్‌పూర్ —జయనగర్ — నాంభె



బజార్, నిమారే, తమాఘో, ఫులేవి, ఖారిఖోలా ఫుయన్, ఫర్ డింగ్ ద్వారా ధ్యాంగో ఘోచే—

ఈ ధ్యాంగోఘోచే వచ్చేసరికి ఉన్నతమైన హిమాలయాల వునికి ప్రతీ మౌంటెనీర్‌ని తాకుతూవుంటుంది.

దూరంగా ఆకాశాన్నంటుతూ వున్నతమైన శిఖరాలు హిమాలయాల వర్ణన కాళిదాసు చేసినంతగా ఎవరూ చేయలేదంటారు. ప్రవరాఖ్యుని కాలికి పసరు పూసి ఆకాశ మార్గాన పయనింపచేస్తూ తెలుగులో పెద్దనగారు చేసారా ప్రయత్నం.

సగరుల పరలోక ప్రాప్తికి భగీరథుడు శివుని ధ్యానించి గంగ స్వర్గం నుంచి క్రిందపడేటప్పుడు ఆ ధాటికి భూమి తట్టుకోలేదు కాబట్టి సర్వేశ్వరుడవు నీవే కాపాడాలనగా మహాశివుడు, ఉత్తుంగ తరంగిణి, పావనోదార సరిత్తుంగ తరంగమైన గంగను, తన జటలలో బంధించి నెమ్మదిగా వదలుతాడు. హిమాలయలే శివుని జటాజూటాలు.

అకుంఠితమైన స్వామి భక్తికి ప్రతీకుడు, వేదాంగాల నిధి అయిన ఆంజనేయుడు ఈ పర్వతాలలోనే చిరంజీవిగా ఇప్పటికీ "రాం రాం" అని ప్రార్థిస్తూ వున్నాడు.

మూర్ఛావేశంతో పాండు పుత్రులను సంహరించి తన తప్పు గ్రహించి పాండవులను చంపాలనే బ్రహ్మాస్త్ర ప్రయోగం చేసి తర్వాత కృష్ణపరమాత్మ బోధ, వివేకం తలకెక్కి తమస్సు నుండి దూరంగా హిమాలయాలకి పోయి తపస్సు చేసుకుంటున్న అశ్వత్థామ అక్కడే వున్నాడు. ఇంకా ఎనిగ్‌మేటర్ యతి సరేసరి— అప్పుడప్పుడు కనిపించి కనుమరుగవుతూ—

మన చుట్టూ వుంటూ మనకి కనపడిన ప్రపంచంలో వారున్నారు. వారిని పలకరించే ఫ్రీక్వెన్సీలో పిలిస్తే పరమ శివుడు శంఖనాదంతో వినిపిస్తాడు—హనుమ బ్రహ్మానందాన్నిచ్చే మధుర స్వరంతో రాం అని పలుకుతూ కనిపిస్తాడు.

విజ్ఞాన పరంగా చూస్తే—

ఆరు కోట్ల సంవత్సరాల క్రితం దక్షిణ టిబెట్ క్రింద ఇండియన్ ప్లేట్ యొక్క చివరి భాగపు ఓషనిక్ లిథోస్ఫియర్ చేరిపోయింది. భూమి పొరల్లో అంతర్గతంగా జరిగిన మార్పువల్ల అంటార్కిటికా ప్రాంతంలోని ఇండియన్ ప్లేప్ యూరేషియా ప్లేప్‌తో ఢీకొన్నది. అపుడు హిమాలయాలు పైకి లేచాయి. ఈ వాదనకు ఆధారంగా అన్నపూర్ణ శిఖరం ప్రక్కనున్న కాళీగండగ్‌లోయ, పడమరన ధవళగిరి కనిపిస్తాయి. తూర్పు పడమర బెండింగ్ ఫోల్డ్స్‌తో కూడిన కప్స్ ఇక్కడ కన్పిస్తాయి.

ఇండియన్ ప్లేప్ యూరేషియా ప్లేప్స్‌తో ఢీకొట్టగానే ఇండియన్ ప్లేప్ కొంత మేరకు బెండ్ అయింది. దాని కారణంగానే టిబెట్ పీఠభూమి విస్తరణ కూలిపోతున్నట్లుగా అక్కడక్కడ లోయలు. ఈ బెండ్ మూలానే గంగా తీరా మైదానాలు ఏర్పడ్డాయి. శరత్ గ్రూపులో మిగిలిన ఏడుగురూ ఇనిస్టిట్యూట్ వాళ్ళే. రాంలాల్ శ్యాంప్రసాద్—

హిమాచల్ ప్రదేశం నుంచి వచ్చారు. అజయుబ్ సింగ్ లూథియానా నుంచి, గఢ్వాల్ రీజియన్ నుంచి, గురులాపాంగ్ నార్త్ ఈస్ట్ నుంచి, ఉరాంగ్, చక్రబోర్తీ, షెర్పాలు ప్రొఫెషనల్ లోడ్ కేరియర్స్ గ్రూపు లీడరు గురు.

శరత్ గ్రూపు థ్యాంగ్‌బోంబే అన్న ప్రదేశానికి బయలుదేరారు. జడలతో నిండిన చిన్న చిన్న కొండలల్లా కదులుతున్న యాక్ గుంపులు అక్కడ చాలా కన్పిస్తాయి.

మంచు మీద సూర్యకాంతి ప్రతిఫలించి కళ్ళను శరీరాన్ని కాలుస్తూ వుంది. 'స్నో బ్లైండ్ నెస్' రాకుండా గాగుల్స్ ధరించారు.

ఎవరెస్టు అవరోహణం, ప్లాను ప్రకారం పదిహేడు రోజుల్లో పూర్తయిపోవాలి.

మే ఒకటిన తారీకుకి మొదటి బేస్ క్యాంప్ థ్యాంగభోచే అనుకున్నట్టుగానే చేరుకున్నారు. మూడు రోజులు అక్కడ వుండాలి.

అక్కడనుంచి రెండో బేస్ క్యాంప్ 'కుంభూ' ఆ తర్వాత లోటేసే ఆఖరి క్యాంప్. సౌత్‌కాల్. సౌత్‌కాల్ నుంచి ఎవరెస్టు మూడు వందల మీటర్ల దూరం.

గురు ఇదివరకు లోటెసే వరకు వచ్చి వాతావరణం బాగా లేక తిరిగి వెళ్లిపోయాడు.

పర్వతారోహణలో వెదర్ ఫోర్ కాస్ట్ ఆక్సిజన్ లాటిది. ఈ పర్వతాల మీది వాతావరణం. క్షణాల్లో మారిపోతూ వుంటుంది. మంచు పర్వతాల మీద ఎండ బాగా రిఫ్లెక్ట్ అయి మైదానాలలో లాగా ఎంతో వేడి కల్గిస్తుంది. అపుడు విపరీతంగా వుక్కగా వుంటుంది. ధ్యాంగ్ భోచేలో ఈ అనుభవం ఎక్కువగా ఎదురవుతుంది.

అపుడు ప్రక్కనే దొరికే మంచు ముక్కలు తలమీద పెట్టుకోవచ్చు. చల్లదనానికి ఆ మంచే నోట్లో వేసుకుని చప్పరించవచ్చు.



## ప్రియుడు

రాముని ఆసక్తిగా అడిగాడు రమేష్ "ప్రేయసికి పేరు మార్చేవరకు వచ్చిందటగా — నీ ప్రేమ వ్యవహారం?"

"ఆ మాట నిజమేగాని... పేరు మార్చింది నేను కాదు, నా ప్రేయసి మూడో ప్రియుడు"

"ఆ...!"

—ఎ.ఉజ్వల (సికింద్రాబాద్)

హిమాలయాల్లో మరో ప్రమాదం అవలాంఛస్'' మంచు పెళ్ళలు విరిగి పడడం.

దారిలో మరో ప్రమాదం క్రెవైజ్‌లు ఫిస్సర్లు— మంచులో ఏర్పడే చీలిక. ఈ చీలిక ఒక్కోసారి భయంకరంగా నోరు తెరుచుకున్న మంచు పులిలా వుంటుంది. ఒక్కోసారి ఈ చీలిక చిన్నదిగా వుంటుంది. కాలేస్తే జారి ఆ చిన్న చీలికలో కొన్ని మీటర్లు క్రిందికి పడే అవకాశం వుంది.

చీలిక మొదలయే చోట అంతం అయ్యే చోటల ముందు గొడ్డళ్ళతో కొట్టి మంచు లూజ్‌గా లేదని తెలిసిన తర్వాతే కాలు పెట్టాలి.

మొదటి బేస్ క్యాంప్‌లో టెంట్స్ పిచ్ చేశారు. అక్కడ మూడు రోజులుండి ప్లాన్స్ డిస్కస్ చేసి ఎక్విప్‌మెంట్ టెస్టు చేసుకుని నాలుగో రోజు కుంభాకి బయలుదేరాలి.

శరత్‌కు చుట్టూరా పాల సముద్రంలా వున్న మంచు అందంగా కన్పిస్తోంది. ఈ పాల సముద్రంలో హాలాహలంలా అదెక్కడుంది? గ్రూపులో ఎవరూ తిండి గురించి పట్టించుకోలేదు— నార్త్ ఈస్ట్ నుంచి వచ్చిన చక్రబోర్తి తప్ప.

బేస్ కేంపుకు వచ్చిన దగ్గరనుంచి ఏదో గొణుక్కుంటూనే వున్నాడు బోర్తి. వీడికి తెలియదా— పర్వతాలలో జీవితం హార్ష్‌గా వుంటుందని.

ఆ మధ్యాహ్నానికి వాతావరణం మారిపోయింది. ఎర్రటి ఎండ జాడ ఎక్కడా లేదు.

తెల్లటి మంచు మైళ్ళ కొద్దీ వ్యాపించినా దూరంగా వున్న శిఖరాలు కన్పించేవి, ఇప్పుడు నాలుగడుగులు దూరంలో ఏముందో కనపడడంలేదు. మేఘాలతో ఆకాశం నిండిపోయింది.

మంచుపువుల్లా చిటపటమని వర్షం

మధ్యాహ్నాం ఒంటిగంటకే చీకట్లు ఆవరించుకున్నాయి.

కాంప్ గ్రూప్‌తో గురు అన్నాడు.

మనం వెదర్ ఎలా వుంటుందో చెప్పలేం. థ్యాంగ్‌బోచే మొనాస్ట్రీ (గుడి లాంటిది)లో 'లామా'ల ఆశీర్వాదం పొందాలి. మీలో కొందరు నాన్ బుద్దిస్ట్, నాన్ హిందూ వుండొచ్చు. వాళ్ళు ఆగిపోవచ్చు.

వాన తగ్గగానే ఎత్తయిన రిడ్జి మీదవున్న నేను అక్కడికి వెడుతున్నా.

మూడు గంటలకు వాన తగ్గింది.

గ్రూపులో పదిమంది మొనాస్ట్రీకి బయలుదేరారు.

అది ప్రశాంత ప్రార్థనా మందిరం. ప్రార్థనా చక్రాలను వారు తిప్పారు. అక్కడి లామాలు ఈ గ్రూపుకి వేడి తేనీరిచ్చారు. ప్రతి సభ్యుడికి రెండు జండాలిచ్చారు. దారిలో ప్రమాదాలు ఎదురవకుండా రక్షణకు ఒకటి, రెండోది ప్రయాణం పూర్తయ్యేంతవరకు వాతావరణం బాగుండేందుకు.

ఆ రాత్రి అక్కడే ఆగిపోయారు. లామాలు వేడి వేడి పరాటీలు, పాలతో చేసిన పెరుగు



ఇచ్చారు. గ్రూపులో ఎవరికీ స్లీపింగ్ బ్యాగ్స్ లేవు. మోనాస్ట్రీ భవనంలో వాటి అవసరం లేదు.

అందరూ నాలుగయిదు గంటలు సుఖంగా నిద్రపోయారు.

తెల్లవారుజామునే లేచి ముఖ్య లామాకు నమస్కరించి ఆయన ఆశీస్సులు పొంది తిరిగి

క్యాంపుకు వచ్చారు.

శరత్ ప్రత్యేకంగా ప్రార్థించాడు. తనొచ్చిన పని ఫలవంతం కావాలని.

మిగిలిన రెండు రోజులు దగ్గరగా వున్న పీక్స్ ప్రాక్టీస్ క్లైంబ్ చేసారు.

నాలుగోరోజు "గురు" మరికొందరు షెర్పాలను తీసుకోవాలనుకున్నాడు.

ఎలా కబురందిందో ధృఢకాయులైన నలుగురు షెర్పాలు ఆ సాయంత్రానికే హాజరయ్యారు.

అనుకున్న ప్రోగ్రాముకన్నా మరోరోజు ఎక్కువ అయింది.

'ధ్యాంగ్ బోచే' బేస్ క్యాంపులో అందరికీ కులాసాగా గడిచిపోయింది.

ఇక ముందున్నది కఠినాతి కఠినమైన ప్రయాణమని గురు హెచ్చరించాడు.

పధ్నాలుగుమందితో గ్రూపు బయలుదేరింది. ధ్యాంగ్ బోచే సముద్ర మట్టాన్నుంచి 12000 అడుగులే. రెండో బేస్ క్యాంపు 'కుంభు' 18000 అడుగులు.

నిలువుగా వున్న మంచుగోడలు. మంచుగొడ్డళ్లతో చెక్కమెట్లు ఏర్పాటు చేస్తూ ముందు లీడింగ్ గ్రూపు వెడుతుంది. అందరి నడుములకు త్రాళ్లు. ఒక్కొక్క అంగుళమే జరుగుతూ ముందుకు కదులుతున్నారందరూ.

మధ్యాహ్నమైంది. హఠాత్తుగా వాతావరణం మారిపోయింది. గంటకు వంద కిలోమీటర్ల వేగంతో గాలి మొదలయింది. మంచు పొడి చుట్టూరా నిండిపోయి ఒకళ్ళకొకళ్లు కనబడడంలేదు.

'గుర్ఖు' అరచి చెప్పాడు. "సస్పెండ్ ఆపరేషన్స్" ఎక్కడివాళ్లు అక్కడే ఆగిపోయారు. ప్రాణాలుగ్గబెట్టుకుని ఆ గాలికి పట్టుతప్పి ఎవరైనా విసిరేయబడితే అంతులేని అగాధాలలో ఎక్కడో— మనిషి జాడ మరి దొరకదు.

ఈ బీభత్సం గంట కాలం నడిచింది.

నెమ్మదిగా గాలి తగ్గింది.

మరలా మంచుగొడ్డళ్ళతో మంచులో మెట్లు చెక్కుకుంటూ గ్రూప్ ముందుకు సాగించింది ప్రయాణం.

సాయంత్రానికి 'కుంభు' గ్లేషియర్ చేరుకుని టెంట్లు పిచ్ చేసుకున్నారు.

ఎముకలు కొరికే చలి! ప్రాణవాయువు అసలు లేదనే చెప్పాలి. ఆక్సిజన్ బాటిల్స్, మాస్కులు అమర్చుకుని పనులు చేసుకుంటున్నారు.

ఈ ఎక్స్పిడిషన్‌లో మూడో ఘట్టం "లోట్సే ఫేస్".

ధ్యాంగ్‌బోచే నుంచి కుంభు వచ్చేటప్పుడు ఈ గ్రూపు ఒక అద్భుత దృశ్యాన్ని చూసింది.

అందే మంచు జల (?) పాతం, నీరు మంచుగా మారుతూ నీటి చుక్కలు మంచుబిందు రూపంలో పడే పాతం. రెండువేల అడుగుల ఎత్తునుంచి పడే ఆ దృశ్యం

చూసినవారి జన్మ ధన్యం.

అక్కడే చూసాడు శరత్.

కొన్ని రక్‌సేక్‌లు. రైన్‌డీర్ బూట్లు, ఆక్సిజన్‌మాస్క్‌లు.

''హిమాలయాలు డస్ట్‌బిన్‌గా తయారు చేస్తున్నారు వీళ్లు'' కోపంగా అన్నాడు గురు.

''పనయిపోయిన తరువాత వీటిని క్రిందకి తోసుకుపోవచ్చుగా''

ఆ జలపాత ప్రదేశం దగ్గరే 'క్లే'తో చేసిన చిన్న తొట్టె. దానిలో పనికిరాని సామాన్లు.

శరత్ నవ్వుతూ అన్నాడు ''అందుకోసమే ఈ క్లే డస్ట్ బిన్ తయారుచేసి ఇక్కడ పెట్టింది''

చక్రబొర్తి ఇక నావల్లకాదని కిందకి వెళ్లిపోతానని గోల చేస్తున్నాడు. గురు పట్టించుకోలేదు. అలా చేస్తే వున్న ఏడుమంది షెర్పాలలోను ఇద్దరినైనా చక్రబొర్తితో పంపాలి.

ఆ రాత్రి అక్కడ విశ్రమించిన తరువాత మర్నాడు ఈ ఎక్స్‌పిడిషన్ గ్రూప్ మరో క్యాంపుకు ప్రయాణమైంది.

అతి నెమ్మదిగా ప్రయాణం సాగుతోంది.

అప్పుడు వినిపించింది

ఆకాశం పగులుతున్నట్లు ధ్వని...

ఆ నిశ్శబ్దం వుషోదయంలా ప్రళయకాల ఘర్జన...

''ఇప్పుడే పరిస్థితి మారేటట్టు వుంది. ఇక్కడ సాధారణంగా మధ్యాహ్నాలు తుఫానులొస్తాయి'' గురు అన్నాడు.

## జీనియస్



ఇంగ్లాండ్‌లోని ఒక అబ్బాయిని తల్లి నాయనా! నీవు మంచి వ్యవసాయదారుడివి కావాలంటే పొలానికి వెళ్లి అన్నీ గ్రహించాలి అని చెప్పి స్కూలు మాన్పించి వారానికోసారి నౌకరుతో మార్కెట్‌కి పంపేది బేరసారాలు నేర్చుకోవడానికి. మన కుర్రాడు తల్లికి భలే టోకరా ఇచ్చేవాడు. ఆ తల్లి తిన్న టోకరా బాలుడే ప్రసిద్ధ లెక్కల శాస్త్రవేత్త సర్.ఐజాక్ న్యూటన్.

—అమ్ముతుని రాజ్యశ్రీ

అతని అంచనా తప్పని కొన్ని నిముషాల్లో తేలిపోయింది.

పిడుగులు పడుతున్న ధ్వనితో ఒక మంచు గ్లేషియర్— అతి వేగంగా కదులుతూ మంచునీ, మంచురాళ్లని తనతో మోసుకొస్తూ జారిపోతూ విపరీతమైన శబ్దంతో లోయలో పడుతోంది.

అది అవలాంచ్.

మంచు చరియ.

నిమిషాల్లో అది దగ్గరవుతోంది.

ఎక్స్‌పిడిషన్ వాళ్లు ఎక్కడి వాళ్ళక్కడే ఆగిపోయారు.

భూకంపం వచ్చినట్లు ఆ ప్రదేశమంతా కదిలిపోయింది. మంచు చరియ అదృష్టవశాత్తు వీరివైపు రాలేదు. కాలి కింద నేల కదులుతున్నట్లు వుంది. అయినా

నిముషాలు గడిచాయి.

అవలాంచ్ ఎన్నో రిడ్జిస్‌ని నాశనం చేస్తూ కొత్త వాటిని సృష్టిస్తూ దూరంగా జరిగిపోయింది.

చుట్టూరా మంచు పొగ.

ఆ పధ్నాలుగుమందిలో ఒకరికొకరు కనపడడంలేదు.

దాదాపు అరగంట తరువాత.

గురు అరిచాడు "ఎవ్రీబడీ ఆల్‌రైట్"

"హా" పధ్నాలుగు గొంతుకలు కోరస్‌గా అరిచాయి.

చదునైన ప్రదేశంలో క్యాంప్ సైట్ సెలెక్ట్ చేసుకుని టెంట్లు వేసారు.

ఆ రాత్రంతా భయంభయంగా గడిచింది.

నెక్ట్స్ క్యాంపు సౌత్‌కాల్.

ఆ తరువాత మూడువందల మీటర్ల దూరమే ఎవరెస్ట్.

అందరూ తయారయ్యారు.

కానీ గ్రూపులో పన్నెండుమందే వున్నారు.

చక్రబొర్తి టెంటులోంచి రానని భీష్మించుకున్నారు.

"శరత్ ఎక్కడ?"

"కనబడడంలేదు" షెర్పాలు అన్నారు.

అందరూ వెదకడం మొదలుపెట్టారు.

శరత్ జాడలేదు.

సందిగ్ధంలో పడ్డారు వాళ్లు.

ముందుకు వెళ్లాలా సౌత్‌కాల్ క్యాంపుకు, క్లిష్టతరమైన ప్రయాణం అంతా కలసి కట్టుగా వుంటేనే ఏదైనా చెయ్యగలరు.

చక్రబొర్తి తిరిగి వెళ్లిపోవాలని గోల చేస్తున్నారు.

గురు నిర్ణయం తీసుకున్నారు.

ఇద్దరు షెర్పాలతో చక్రబొర్తిని తిప్పి పంపేయడం, దారిలో శరత్ గురించి వెతకడం.

మిగిలిన పదిమంది ముందుకు ప్రొసీడవడం.

బోర్తి సంతోషంగా అంగీకరించాడు.

"అమ్మయ్య ఈ దరిద్రపు మంచుపర్వతాల్లో చచ్చేకన్నా ఇంట్లో వెచ్చగా సుఖంగా వుండడం మేలు. జన్మలో పర్వతారోహణ పేరెత్తను" అనుకున్నాడు.

గురు బృందం ముందుకు సాగిపోయింది.

బోర్తి, ఇద్దరూ షెర్పాలతో కిందకి బయలుదేరాడు.

* * *


అదే టైంలో బెహల్ వైర్‌లెస్ సెట్ "గురు గురు"మని శబ్దం చేస్తూ వుంది.

"కాలింగ్ బెహల్ కాలింగ్ బెహల్ రోజర్"

బెహల్ ఉలిక్కిపడి లేచాడు.

"ఎస్ ప్రశత్ గో ఆన్ రోజర్"

"నా అంచనా సరిపోయింది. కుంభు జలపాతం దగ్గర క్లేతో చేసిన డస్ట్‌బిన్‌లో ఈ డెడ్లీ బాటిల్ వుంది. సరదాగా జలపాతం చూస్తున్నట్లు నటిస్తూ చూసాను. ఈ క్లేపాట్‌కి ఈ



బాటిల్ క్లేంప్ చేసి వుంది. అప్పుడే చుట్టూ చూసాను. నీలంరంగు యూనిఫారాలతో దూరంగా నలుగురయిదుగురు కనబడ్డారు. మీకు తెలుసు వాళ్లు ఎవరో.

మా గ్రూప్‌తో ఏమీ తెలీనట్టు వెళ్లిపోయాను. రాత్రి అందరూ పడుకున్నాక తిరిగి ఆ సైట్‌కి వచ్చాను.

నెమ్మదిగా వర్క్ అవుట్ చేసి దాన్ని డీఏక్టీవేట్ చేసాను. రేడియో ఆక్టివ్ రేస్ రిలీస్ కాకుండా ఆ వాల్వ్‌ను జామ్ చేసాను రోజర్''

గుడ్ జాబ్ ప్రస్తుతం ఈ గండం గడిచింది. ఆ బాటిల్ నీతో తీసుకురా—రోజర్''

''ప్రయత్నిస్తాను ఓవర్''

బెహల్‌కు తృప్తిగా వుంది.

ఏదో అద్భుతం జరిగిన ఫీలింగ్.

ఈ డెడ్లీ బాటిల్ పీడ వదిలింది. ఇక ముందు ఇలాంటివి జరగకుండా ప్రికాషన్స్ తీసుకోవాలి. దానికి మన దగ్గర టాలెంట్ వుంది. కావలసినంత టైముంది.

బెహల్ ఆ రాత్రి తృప్తిగా నిద్రపోయాడు.

* * *

బోర్తి ఆనందంగా వున్నాడు. ''బ్రతుకుజీవుడా'' అనుకున్నాడు.

''ధ్యాంగ్ బోబే'' నుంచి ''నాంబే బజారు''వచ్చేసరికి అక్కడ ''రాంకింకర్'' సిద్ధంగా వున్నాడు. బోర్తి ఆయన్ని చూడగానే బిత్తరపోయాడు.

''మిస్టర్ బోర్తీ నీ సామాన్లు హేండోవర్ చెయ్యి'' ఆజ్ఞాపించాడు రాంకింకర్.

''ఎందుకు సార్''

''నామర్ద్. మధ్యలో పారిపోయి వచ్చేస్తావా. నీవల్ల దేశానికి ఎంత ఖర్చు''

''నేనొక్కడినేనా ఆ ఆర్మీ మనిషి శరత్ పారిపోయాడు. దారిలో అతని బేగ్ దొరికింది. అతను లాస్ చేసాడు గదా.''

రాంకింకర్ మనుషులు బోర్తి సామాన్లు, శరత్ సామాన్లు స్వాధీనం చేసుకున్నారు.

బోర్తి గోలగోలగా ఏడుస్తున్నాడు.

''ఏడ్చేవంటే నీకు లక్షరూపాయలు ఫైనేస్తాను'' అని రాంకింకర్ బెదిరించడంతో ఏడుపు ఆపాడు.

* * *

అక్కడినుంచే రాంకింకర్ బెహల్‌కు ఫోన్ చేసాడు. ఒకే ఒక మాట మాట్లాడాడు.

''లవ్ ఫం కుంభు''

''ఐ విల్ పర్సనల్లీ కలెక్ట్''

* * *

వైట్ సెక్యూరిటీ మధ్య ది డెల్లీ బాటిల్ తన రూములో పెట్టుకున్నాడు బెహల్.

రెండోసారి ఇచ్చిన వైర్‌లెస్ మెసేజ్‌లో ఆ బాటిల్ తను తీసుకురావడం మంచిది కాదని తిరిగి వచ్చేస్తున్న బోర్తితో పంపుతున్నట్లు మెసేజ్ పంపాడు శతర్, ఇద్దరు షెర్పాలు, బోర్తి వచ్చేదారిలో తన రక్‌సేక్ పెట్టానని చెప్పాడు.

బెహల్ శరత్ రాకకోసం ఎదురు చూస్తూ వున్నాడు.;

అయితే శరత్ ఇంక తనని కాంటాక్ట్ చెయ్యడని ఆయనకు తెలీదు.

వైర్‌లెస్ రేంజ్ పవర్ అంత ఎక్కువ వుండదు. దాన్ని బూస్ట్ చెయ్యకపోతే—

శరత్ మెసేజ్, ఆర్మీ ఇంటర్‌సెప్ట్ చేసి బూస్ట్ చేసి బెహల్‌కి అందించేది.

కోడ్‌లో వారి సంభాషణ ఎవరికీ అర్ధం అయ్యేది కాదు. ఆ మెసేజ్ డీకోడ్ చెయ్యడానికి ప్రయత్నించారు కౌంటర్ స్పైస్.

అప్పటికే రెండో మెసేజ్ కూడా ప్రసారమైపోయింది బెహల్‌కు.

శరత్‌మ క్లే బిన్ దగ్గర చూసినప్పుడే దూరంగా వుండి అబ్‌సర్వేషన్ పోస్టు నుంచి బైనాక్యులర్స్‌లో శత్రువులు చూసారు. దూరంగా వున్న హెడ్‌క్వార్టర్స్‌కి మెసేజ్ అందించారు.



## రూల్?

''దేశ జనాభాను నియంత్రించడానికి తీసుకోవలసిన నిబంధన ఒకటి చెప్పరా గోపీ'' అడిగాడు సోషల్ మాస్టారు.

''కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నవారికే 'పెళ్ళి' అని చట్టం తీసుకురావాలి సార్''

''ఆ......''

—బి. వెంకటరామిరెడ్డి (నాగినేనిప్రోలు)

రెండోరోజు శరత్ ఎవరి కంట పడకుండా బాటిల్ ఆఫ్ డెత్‌ను డేయాక్టివేట్‌చేసి తన రక్‌సేక్‌లో పెట్టి బోర్తి షెర్పాలు దారిలో వారి కంటపడేటట్లు చేసాడు.

ఇప్పుడు ఈ 'థింక్స్' మిస్‌లీడ్ చెయ్యాలి. లేకపోతే వీళ్లు బోర్తి పని పడ్తారు అనుకున్నాడు శరత్.

ఇక్కడనుండి 'కుంభు' వెళ్లి అక్కడనుండి లోట్సేఫేజ్ వెళ్లి మెయిల్ ఎక్స్‌పిడిషన్‌లో కలవాలి. నిజం తెలిసే టైముకు అబ్జెక్షనబుల్ ఎవిడెన్సయిన ఆ సీల్డ్ బాటిల్ బెహల్ చేతిలో వుంటుంది. అదీ శరత్ ప్లాన్!

శరత్ కుంభు దిశగా కదలడం నాలుగు జతల కళ్లు చూసాయి. అబ్జర్వేషన్‌కు స్టేషన్ మంచి.

పెద్ద పాలకడవలో చిన్న నలకలా ఆ మంచులోయలో శరత్ వాళ్లకుకనబడ్డాడు.

* * *

గురు మిగిలిన తొమ్మిదిమంది 'సౌత్‌కాల్'' చేరుకున్నారు. సౌత్‌కాల్‌లో షెర్పాలు దిగబడిపోయారు. మిగిలిన ఆరుమంది మూడు గ్రూపులుగా విడిపోయారు.

ముందు గురు, ఉపాంగ్, తమ మంచుగొడ్డళ్లతో ముందుకు సాగారు. ఎవరెస్టు శిఖరం దిశగా.

ఆ రోజు మే 21. ఉదయం తొమ్మిదిగంటలు.

వాతావరణం ప్రశాంతంగా వుంది.

ఆ మూడువందల మీటర్ల దూరం నడవడానికి నాలుగు గంటలు పైనే పట్టింది.

ఆ సమయంలో లోట్సేఫేస్‌లో పర్వతాలు ప్రతిధ్వనించాయి.

మంచు చరియ ఒకటి కదిలింది. ట్రిగ్గరింగ్ యాక్షన్‌కు అది చాలు.

స్నోబాలింగ్ ఎఫక్టుతో అది ఆ ప్రదేశాన్నంతా వూపేసింది.

రెండురోజుల తరువాత గురు బృందం తిరుగు ప్రయాణంలో అక్కడేమీ జరగనట్టే అనిపించింది వాళ్ళకు.

ఎవరెస్టు ఎక్స్‌పిడిషన్ గ్రూపులో పదమూడుమంది తిరిగి వచ్చారు. వారికోసం ఎదురుచూసే బంధువులు, మిత్రులు, భార్యాపిల్లలు ప్రేమానురాగాలతో స్వాగతం పలికారు.

ఆ పధ్నాలుగో మనిషి శరత్‌ని ఎవరూ గుర్తుపెట్టుకున్నట్లు లేదు.

దేశాన్ని పెద్ద విపత్తునుండి కాపాడిన ఆ వ్యక్తి పేరుకూడా సరిగ్గా గుర్తులేదు వాళ్లకు.

ఎదురు చూసే అమ్మ ఎప్పుడో ధూళిలో కలిసిపోయింది.

ఎదురు చూడవలసిన ప్రియురాలు మరొకరి ఇల్లాలు.

కల్నల్ బెహల్ చాలా కాలం ఎదురుచూసాడు.

"పూర్‌బోయ్ హి ప్లేడ్ విత్ హిజ్ లైఫ్" అనుకున్నాడు. తరువాత భుజాలెగరేసి

అతని క్వార్టరు గుమ్మం దగ్గర యాత్ర నుంచి తిరిగొచ్చిన హరిసింగ్ దిగులుగా ఎదురు చూస్తూ వున్నాడు శరత్ రాకకోసం.


"భయ్యా సాబ్; ఆప్ కహా గయా!" అని మూగగా ప్రశ్నిస్తున్నాడు.

బహుశా అతనూ ఎక్కువరోజులు అక్కడ వుండకపోవచ్చు.

ఎందుకంటే—

ఆకలిగొన్న హిమాలయాలు శరత్‌ను విడిచిపెట్టలేదు కాబట్టి.

(అయిపోయింది)*



డిజైన్: స్నేహసుధ (విశాఖపట్నం)